Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 196 పేజీలు 8 వెల : 5 బుధవారం 04 ఫిబ్రవరి 2026




# వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి





అమరావతి: అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఒక చారిత్రక మైలు రాయి అని సీఎం చంద్రబాబు అన్నారు. దీన్ని విజయవంతంగా పూర్తిచేసినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. టారిఫ్‌లను 18శాతంకు తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇది నిరంతర గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయమని చెప్పారు. మోదీ నాయకత్వంలో భారత్ ఒక గ్లోబల్ ఆర్థిక శక్తిగా తన స్థానం మరింత పటిష్ఠం చేసుకుంటోందన్నారు. ఈ ఒప్పందం భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని చెప్పారు. ముఖ్యంగా ఏపీలోని యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టించనుందని చంద్రబాబు పేర్కొన్నారు. భారత్ – అమెరికాల మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి చారిత్రాత్మక మైలురాయి అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ ఒప్పందం కుదరడంపై సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సుంకాలను 18 శాతానికి తగ్గించడం ద్వారా ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం పేర్కొన్నారు. నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు సీఎం. భారత ఎగుమతుల్లో పోటీతత్వాన్ని గణనీయంగా పెంచేలా

**గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయం**

**ఒప్పందాన్ని స్వాగతించిన సిఎం చంద్రబాబు**



## దేశ గొప్పతనను అడ్డుకోలేరు

**వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ**

**ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి**

**మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం**

వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు.

2లో..



## గీతంకు అక్రమంగా భూముల అప్పగింత

హైకోర్టులో విచారణ...కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

అమరావతి: గీతం యూనివర్సిటీకి ప్రభుత్వ భూముల బదలాయింపుపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. రూ. 5000 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను గీతం సంస్థకు కట్టబెట్టడంపై హైకోర్టులో విశాఖ న్యాయవాది గ్రేస్ పిల్ వేశారు. ఆయన రాజకీయ ప్రయోజనాలతో ప్రజలకు సంబంధించిన భూములను ప్రభుత్వం ఇష్టానుసారంగా ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడం చట్ట వ్యతిరేకమని పిటిషన్ తరపు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు మార్గాల ద్వారా ప్రభుత్వ భూములను గీతం సంస్థకు అప్పజెప్పాలని ప్రయత్నిస్తోందని వాదించారు. అయితే 51.2 ఎకరాల భూమిని గీతం సంస్థకు ప్రభుత్వం కట్టబెడుతనేందుకే ఎటువంటి ఆధారాలు లేవన్నారు ప్రభుత్వ లాయర్లు. అయితే చట్టపరంగానే భూమిని గీతం సంస్థకు ప్రభుత్వం బదలాయిస్తుందని యూనివర్సిటీ తరపు న్యాయవాదులు వాదించారు. పిల్ ను కొట్టేయాలని హైకోర్టును అభ్యర్థించారు. పిల్ ను పూర్తిగా విచారించకుండా కొట్టేయలేమని ఏపీ హైకోర్ట్ తెలిపింది. చేతి ఆధారాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది ఏపీ హైకోర్ట్.

## సిట్ నివేదికను కాదని విమర్శలా?



**జంతువుల కొవ్వు కలవలేదని నివేదిక ఇచ్చాక విచారణలా?**

**అడ్డంగా దొరికిపోవడంతోనే చంద్రబాబు తంటాలే**

**టిటిడి మాజీ చైర్మన్ బూమన కరుణాకర్ రెడ్డి**

2లో..

## పాలకులే గుండాల్లా.. రౌడీల్లా మారారు



2లో..

**మళ్లీ వస్తాం.. మళ్లీ కొడతాం' అని హెచ్చరికలా**

**రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్న టిడిపి నేతలు**

**మండిపడ్డ మాజీమంత్రి విడుదల రజని**

కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్నారు. లడ్డూ ఇష్యూను డైవర్ట్ చేసేందుకు టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నారు. మాపై దాడి చేసి తిరిగి మాపైనే కేసులు పెట్టారు. మాపై దాడి చేశారని ఫిర్యాదు చేస్తే.. కనీసం స్పందన లేదు.



## చంద్రబాబు, లోకేష్ ఆదేశాలతోనే

**అంబటి, జోగిల ఇళ్లపై దాడులు**

**మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపణ**

అమరావతి: చంద్రబాబు, లోకేష్ ఆలోచనల మేరకే అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేశారని.. ఉద్దేశపూర్వకంగానే ఆటవిక చర్యలకు పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గుంటూరు, విజయవాడ ఎంపీల నేతృత్వంలో గూండాలు, కిరాయి మనుషులు, గంజాయి బ్యాచ్ దాడి చేశారు. పెట్రోల్ బాంబ్ విసరడంలో నైపుణ్యం సాధించిన వారితో జోగి రమేష్ ఇంటిపై దాడి చేశారు. పోలీసుల సమక్షంలోనే వందల మంది దాడికి పాల్పడ్డారు' పేర్ని నాని మండిపడ్డారు. 'అసాంఘిక శక్తులను కంట్రోల్ చేయాల్సిన పోలీసులే ఈ దాడులకు అండగా నిలిచారు. జోగి రమేష్ ఇంటిపై దాడికి నాయకత్వం వహించిన వారితో ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ చర్చలు జరిపారు. టీడీపీ గూండాలు పోలీసును కిందపడేసి దాడి చేసినా వారికి పట్టడం లేదు. ట్రైన్డ్ కిరాయి మూకలే పెట్రోల్ బాంబులను విసరగలుగుతారు. మాజీ మంత్రికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏంటి?. ఆటవిక చర్యలకు కొందరు అధికారులు అండగా ఉండటం చూసి కింది స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశినేని చిన్ని నాయకత్వంలోనే జోగి రమేష్ ఇంటిపై దాడి చేశామని టీడీపీ నేతలు పోస్టులు పెట్టారు. వారిపై ఏ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఇదేనా మీ పోలీసింగ్. కేసులో లోకేష్ పేరును చేర్చాలి కదా ఎందుకు చేర్చలేదు?. దాడి జరిగిన వెంటనే క్లూస్ టీమ్‌ను ఎందుకు పంపించలేదు. ఒక్క పోలీస్ అధికారైనా ఘటనా స్థలాన్ని పరిశీలించాలి కదా. మీ కమిషనరేట్ పరిధిలో ఇంత పెద్ద విధ్వంసం జరిగితే మీరు రారా?. మేం చిన్న ధర్నా పెట్టుకున్నా సెక్షన్ 30 పెడతారు. ఇప్పుడెందుకు సెక్షన్ 30 అమలు కాలేదు

## ఎపిలో రెడ్ బుక్ రాజ్యాంగం

**దాడులు, అక్రమ కేసులు పెరిగాయి**

**పార్లమెంట్ ఆవరణలో వైకాపా ఎంపిల నిరసన**

**రాష్ట్రపతి పాలన విధించాలని ఎంపిల డిమాండ్**



2లో..

## సంయమనంతో టిడిపి కార్యకర్తలు

**రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా బాబు కంట్రోల్**

**వైసిపి ఉచ్చులో పడకుండా చూసుకుంటున్నాం**

**హోంమంత్రి వంగలపూడి అనిత**



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ఎలాంటి పొంతన లేదని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గత రెండు రోజుల్లో జరిగిన పరిణామాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తల కోపాన్ని అదుపు తప్పకుండా సంయమనం పాటించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. నాయకులకు వాస్తవాలను వివరించి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను గుర్తు చేసి.. వైసీపీ ఉచ్చులో పడకుండా నియంత్రించామన్నారు హోంమంత్రి. టీడీపీ కార్యకర్తలను గత 20 నెలలుగా పూర్తి అదుపులో పెట్టాం కాబట్టే రాష్ట్రంలో మంచి వాతావరణం నెలకొందని తెలిపారు. కార్యకర్తల కడుపు మంటను అర్థం చేసుకున్నప్పటికీ, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సరైన సమయంలో హితబోధ చేసిన నాయకుడు చంద్రబాబు అని అనిత కొనియాడారు. గతంలో 'బోసు డీకే' అనే పదానికి బూతు సృష్టించి టీడీపీ కార్యాలయంపై జగన్ దాడి చేయించారని గుర్తుచేశారు. ఆ పదానికే తన కార్యకర్తలకు బీపీలు వచ్చాయని జగన్ సమర్థించుకున్నారని మంత్రి తెలిపారు. వైసీపీ నేతలు అసభ్య పదజాలంతో దూషిస్తుంటే కూడా తమ అధినేత ఇప్పటికీ సంయమనం పాటించమని సూచిస్తున్నారని హోంమంత్రి అన్నారు. హింసను, విధ్వంసాన్ని ప్రోత్సహించి ప్రజలను జగన్ భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. బూతులు, హింసాత్మక చర్యలతో వైసీపీ నేతలను ప్రోత్సహించారే తప్ప ఏనాడైనా తప్పని చెప్పారా అంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఒక క్రిమినల్ ఆలోచనా విధానాలను, విజనరీ ఆలోచనలను అర్థం చేసుకున్నారని అన్నారు. క్రిమినల్ ఆలోచనలతో రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేయాలనే ఆలోచన రావాలంటేనే భయపడేలా రాజకీయ రౌడీలకు పోలీసు ట్రీట్మెంట్ ఇస్తామని మంత్రి అనిత వార్నింగ్ ఇచ్చారు.

## పాలకులే గుండాల్లా..రౌడీల్లా మారారు

అమరావతి:వైఎస్సార్‌సీపీ శ్రేణులను టా÷-గ్గ÷ట్ చేస్తూ టీడీపీ నేతల సృష్టిస్తున్న అరాచకంపై మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. పాలకులే గూండాల్లా, రౌడీల్లా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. 'మళ్లీ వస్తాం.. మళ్లీ కొడతాం' అని టీడీపీ నేతలు మాట్లాడటం ఏ సంస్కృతికి నిదర్శనమని ప్రశ్నించారు. ఈరోజు(మంగళవారం, ఫిబ్రవరి 3వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన విడదల రజిని.. 'మళ్లీ వస్తాం.. మళ్లీ కొడతాం అని ఎమ్మెల్యే మాధవి బెదిరిస్తున్నారు. ఆమెను టీడీపీ బలిపశువు చేస్తోందని గుర్తుంచుకుంటే మంచిది. మహిళా పక్షపాతి లాగ తెగ బిల్డప్‌లు ఇస్తారు.. మళ్లీ మీరే దాడులు చేస్తారు. కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్నారు. లడ్డూ ఇష్యూను డైవర్ట్ చేసేందుకు టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నారు. మాపై దాడి చేసి తిరిగి మాపైనే కేసులు పెట్టారు. మాపై దాడి చేశారని ఫిర్యాదు చేస్తే.. కనీసం స్పందన లేదు. కూటమి పాలకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని గుడికెళ్లి మొక్కుకుంటే తప్పా. వెంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఏం జరుగుతుందో మీకు బాగా తెలుసు కదా. వైఎస్సార్‌సీపీ వాళ్లు ఏ గుడికి వెళ్లొద్దని చట్టం చేయండి. తిరుమల లడ్డూ వ్యవహారంలో జరగని కల్తీని జరిగినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. మేము కూటమి నేతలను నిలదీస్తున్నామనే మాపై దాడులు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది. రాష్ట్రంలో రాజ్యాంగం లేదు.. ప్రజాస్వామ్యం లేదు.. శాంతి భద్రతలు లేవు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలసీ, రెడ్‌బుక్ పాలన నడుస్తోంది. రెడ్‌బుక్ అరాచకంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మీరెన్ని దాడులు చేసినా మేము ప్రజల పక్షాన పోరాడుతాం' అని స్పష్టం చేశారు.ద

## సిట్ నివేదికను కాదని విమర్శలా?

తిరుపతి: తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూలో జంతుకొవ్వు, పంది కొవ్వు, చేప నూనె కలిపిన నెయ్యి వాడారని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విపరీతంగా దుష్ప్రచారం చేసిన సీఎం చంద్రబాబు అడ్డంగా దొరికి పోయారని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ధ్వజమెత్తారు. అందులో ఏ మాత్రం వాస్తవం లేదన్న సీబీఐ సిట్ ఛార్జ్‌షీట్‌తో అడ్డంగా దొరికిపోయి, తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు నానాపాట్లు పడుతున్నారని విమర్శించారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం నియమించిన సిట్, నెయ్యిలో ఏ కొవ్వూ కలవలేదని చెప్పినా, మళ్లీ ప్రభుత్వం ప్రత్యేక విచారణ చేయించాలని నిర్ణయించడమే ఇందుకు నిదర్శనం అని ఆయన వెల్లడించారు. ప్రభుత్వానికి చేతనైతే సిట్ రిపోర్ట్ తప్పని సుప్రీంకోర్టును ఆశ్రయించి, అక్కడ రుజువు చేయాలని తిరుపతిలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి సవాల్ చేశారు. సుప్రీంకోర్టు నియమించిన సిట్ అధికారుల్ని సీఎం చంద్రబాబు పిలిపించుకోవడం అసాధారణ విషయం. వారి దగ్గరి నుంచి 11 పేజీల నివేదిక తీసుకుని సుదీర్ఘమైన చర్చ చేశామని కేబినెట్ భేటీ నుంచి బయటికి వచ్చిన మంత్రులు చెప్పారు. చంద్రబాబును కాపాడటానికి, ఆయన చెప్పిన అబద్ధాల్ని కప్పిపుచ్చడానికే వీళ్ల ప్రయాస తప్ప మరోటి కాదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు కలిపారని ప్రకటించడంతో, వాస్తవాలు నిగ్గు తేల్చాలని వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో, ఏ విషయమూ నిర్ధారణ కాకుండా మాట్లాడొద్దంటూ సూచించిన సుప్రీకోర్టు, ఈ వ్యవహారంపై సిట్ ఏర్పాటు చేసింది. అందులో సీబీఐ అధికారులతో పాటు రాష్ట్ర అధికారులు కూడా ఉన్నారు. సిట్ అధికారులు ఏడాది కాలంగా సుదీర్ఘ విచారణ చేసి నివేదిక

ఇచ్చారు. సిట్ అదనపు ఛార్జిషీట్‌లో కానీ, ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్‌ఐ రిపోర్టులో కానీ, చంద్రబాబు ఆరోపించినట్లు నెయ్యిలో జంతువుల కొవ్వు కానీ, చేప నూనె కానీ కలిసినట్లు ఎక్కడా చెప్పలేదు. అయినా చంద్రబాబు ఈ ఛార్జిషీట్‌పై సంతృప్తి చెందకుండా ఇవాళ కేబినెట్ సమావేశంలో నెయ్యి విషయంలో ప్రత్యేక విచారణ చేపడుతున్నట్లు మంత్రులతో బయట ప్రకటన చేయించారు. సుప్రీంకోర్టు నియమించిన సిట్ రిపోర్టు కాకుండా, మళ్లీ విచారణ చేయించాలన్న నిర్ణయం పూర్తిగా తప్పని భూమన అన్నారు. ఒక మంత్రి భోలే బాబాను తెచ్చిన అలీ బాబా ఎవరని ప్రశ్నించారు. ఈ భోలే బాబాను తెచ్చిన చంద్రబాబే. 2018లోనే భోలే బాబా రంగ ప్రవేశం చేశాడు. దాదాపు 87 వేల టిన్నులకు పైగా నెయ్యి ఈ కంపెనీ సరఫరా చేసింది. అది చాలా స్పష్టంగా సీబీఐ నివేదికలోనే ఉంది. కానీ దాన్ని వదిలేసి మా హయాంలోనే నెయ్యి సరఫరా చేసినట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. నిజంగా తిరుమల శ్రీవారి మీద భక్తి ఉంటే, మీ గత ప్రభుత్వంలో సరఫరా అయిన నెయ్యిపైనా విచారణ చేయించాలి. ఆ రోజు 90 శాతానికి పైగా నెయ్యి సరఫరా చేసిన డెయిరీయే మా హయాంలోనూ సరఫరా చేసిందన్న విషయం మీకు గుర్తు చేస్తున్నాం అని అన్నారు. టీటీడీని రాజకీయ పావుగా వాడుకోకపోతే మీ హయాంలోనే నెయ్యి సరఫరా చేసిన వాళ్లు, కొనుగోళ్లు చేసిన వాళ్ల మీద విచారణ చేయించండి. ఇప్పుడు అనిల్ కుమార్ సింఘాల్ దోషి అంటున్నారు. సిట్ ఏర్పాటు చేశాక జంతుకొవ్వు విమర్శలు చేసిన మీరు ఆయన్ను రెండోసారి ఎందుకు ఈవోగా నియమించారని అన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ పదే పదే నెయ్యిలో జంతుకొవ్వు, పందికొవ్వు, చేప నూనె వాడారని దుష్ప్రచారం చేశారు. మీరు ఆరోపించినట్టు ఆ నెయ్యిలో అవేవీ లేవని తేలిపోయింది. అయినా మీరు ఇంకా ఎదురుదాడి చేస్తూ, గత మా ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తిరుమల శ్రీవారిపై భక్తి ఉంటే, ఏ రాజకీయ ప్రయోజనాలు ఆశించకపోతే.. మీ హయాం నుంచే జరుగుతున్న నెయ్యి కల్తీపై విచారణ చేయించమని కోరుతున్నట్లు వెల్లడించారు. మేం నిబంధనల్ని సడలించడం వల్ల నెయ్యి కల్తీ జరిగిందనేది అబద్ధం అని భూమన అన్నారు. కేవలం దురుద్దేశంతో టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీద నింద వేయాలని చూశారు. ఇప్పుడు మళ్లీ ప్రత్యేకంగా విచారణ చేయిస్తాం అంటున్నారు. నెయ్యి మీద మీరు విచారణలు చేయడం కాదు మళ్లీ సుప్రీంకోర్టుతోనే ఆ పని జరిగేలా చూడాలని భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.

## భారత్ రష్యా వ్యూహాత్మక భాగస్వామి

న్యూఢిల్లీ: అమెరికాతో భారత వాణిజ్య ఒప్పందం వేళ రష్యా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ స్పందించింది. రష్యా నుంచి చమురు దిగుమతులు నిలిపివేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారన్న ట్రంప్ మాటల్లో వాస్తవం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ పరోక్షంగా వెల్లడించారు. ఈ అంశంపై న్యూఢిల్లీ నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని, ఇప్పటివరకు దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. భారత్ తమకు అత్యంత కీలకమైన వ్యూహాత్మక భాగస్వామి అని, రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు బలంగా ఉన్నాయని పెస్కోవ్ పేర్కొన్నారు. పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత్ ఎప్పుడూ తన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందని, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తుందని రష్యా విశ్వాసం వ్యక్తం చేసింది. ఇటీవల మోదీతో జరిపిన ఫోన్ సంభాషణ గురించి ట్రంప్ ప్రస్తావిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలును పూర్తిగా నిలిపివేస్తామని మోదీ తనకు మాటిచ్చారని ట్రంప్ ప్రకటించారు. తాము జరిపిన చర్చలు సఫలమయ్యాయని, ఇది అమెరికా సాధించిన గొప్ప విజయమని ఆయన అభివర్ణించారు. అయితే ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే రష్యా నుంచి ఈ వివరణ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత ప్రభుత్వం మాత్రం ట్రంప్ వ్యాఖ్యలపై ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది.

# తెలంగాణలో దడ పుట్టిస్తున్న టైఫాయిడ్

హైదరాబాద్,టైఫాయిడ్ మరణాల్లో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉండటం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. దేశంలో టైఫాయిడ్‌తో ప్రాణాలు విడిచే ప్రతీ ఐదుగురిలో ఒకరు తెలంగాణకు చెందిన వారు అని ఆ నివేదిక వెల్లడించింది. 2023లో దేశంలో మొత్తం 1,075 మంది టైఫాయిడ్ కారణంగా చనిపోగా.. అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే నమోదయ్యాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదు అవుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబుతోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. 2023కు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ రిపోర్ట్ ప్రకారం.. మన



దేశంలో టైఫాయిడ్, పారాటైఫాయిడ్ కారణంగా మొత్తం 1,075 మరణాలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక భారతదేశంలోనే రెండో అత్యధికంగా 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఇక 377 మరణాలతో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అయితే దేశంలోని జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.5 శాతం మాత్రమే కాగా.. టైఫాయిడ్ సంబంధిత మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది.మూడో స్థానంలో 118 మరణాలతో పంజాబ్.. 36 మరణాలతో ఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచాయి. సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా కారణంగా టైఫాయిడ్ సోకుతుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. అపరిశుభ్రమైన నీరు.. పైపులైన్లు వేసేటపుడు, మరమ్మతుల సమయంలో అందులో మురుగునీరు కలిస్తే.. వాటిని తాగడం వల్ల ఈ టైఫాయిడ్ విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. పరిశుభ్రత లేకుండా తయారు చేసే స్ట్రీట్ ఫుడ్, దాని తయారీలో ఉపయోగించే కలుషితమైన నీటిని వాడటం వల్ల.. ఎక్కువగా ఈ టైఫాయిడ్ బారిన పడుతున్నారు. నగరాల్లో నాలాలు, రోడ్లపై మురుగునీరు పొర్లడం, మురికివాడల్లో వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా అతి వేగంగా వ్యాప్తి చెందుతుంది.అయితే టైఫాయిడ్ సోకిన చాలామంది.. దాన్ని ఒక సాధారణ జ్వరం అని భావించి నిర్లక్ష్యం చేస్తారు. మరికొందరు సొంతంగా మెడిసిన్ వేసుకుని తగ్గించుకుందామనే ప్రయత్నం చేస్తారు. కానీ ఇలాంటి నిర్ణయాల వల్లే వారి పరిస్థితి విషమించి ప్రాణాల మీదికి తెస్తోందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోకపోతే.. ఈ టైఫాయిడ్ వల్ల పేగులకు రంధ్రాలు పడటం, రక్తంలో ఇన్ఫెక్షన్ రావడం, అవయవాలు చెడిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సరైన సమయంలో సరైన మెడిసిన్ వాడకపోవడం, సాధారణ యాంటీబయాటిక్స్ పని చేయకపోవడం టైఫాయిడ్ రోగులకు మరో పెద్ద సవాలుగా మారిందని డాక్టర్లు తెలిపారు. నిపుణుల సూచించిన వివరాల ప్రకారం.. నీటిని కాచి చల్లార్చి తాగడం.. వేడి వేడి ఆహారాన్ని తినడం, జ్వరం వచ్చిన తర్వాత డాక్టర్‌ను సంప్రదించి సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల మరణాలను అరికట్టవచ్చని చెబుతున్నారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి అక్కడ పారిశుద్ధ్య చర్యలను పూర్తిగా చేపట్టాలని సూచిస్తున్నారు.

# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.

మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు



బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

# దేశ గోప్యతను అడ్డుకోలేరు

న్యూఢిల్లీ: ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని



హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు.2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

హైదరాబాద్: రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్‌ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలని అధికారులకు సూచించారు.

## మేడారం జాతర విజయవంతం

హైదరాబాద్: ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు. మా ఆదివాసీ సంస్కృతిలో నృత్యం అనేది ఒక భాగం. విదేశాల నుంచి వచ్చేవారు కూడా మా నృత్యాలను ఇష్టపడి చేస్తున్నారు. అలాంటప్పుడు మా సొంత గడ్డపై, మా సంస్కృతిలో భాగంగా నేను నృత్యం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ఇది తన మూలాలకు, ప్రజలకు ఇచ్చే గౌరవమని స్పష్టం చేశారు. వచ్చే జాతర నాటికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మేడారం చుట్టుపక్కల ఉన్న రోడ్లను వెడల్పు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, త్వరలో రాబోయే గోదావరి పుష్కరాల గురించి ములుగు జిల్లా పరిధిలో చేపట్టాల్సిన పనులపై అధికారులతో త్వరలోనే సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.ద

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

హైదరాబాద్: రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు. ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. పౌరులు, తల్లిదండ్రులను రోడ్డు భద్రతకు స్పృహతో కట్టుబడి ఉండేలా ప్రోత్సహించడం, ప్రాణాలను రక్షించడం ఉమ్మడి బాధ్యత అని సురక్షితమైన అలవాట్లు ఇంట్లోనే ప్రారంభమై ప్రతి రహదారిపై కొనసాగుతాయని గుర్తించడం రవాణా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు వినియోగదారులలో క్రమశిక్షణ, అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించే దార్శనికతను పునరుద్ఘాటించారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను పాటించడానికి మరియు రోడ్డుపై ఉన్న ప్రతి జీవితాన్ని గౌరవించడానికి పౌర ప్రతిజ్ఞను తీసుకోవచ్చు, తల్లిదండ్రులు తల్లిదండ్రుల ప్రతిజ్ఞను ఉదాహరణగా తీసుకొని, పిల్లలలో సురక్షితమైన అలవాట్లను రూపొందించవచ్చు. ఈ చొరవ రోడ్డు భద్రత అంటే కేవలం అమలు మాత్రమే కాదని, కుటుంబాలు, పిల్లలు మరియు తెలంగాణలోని ప్రతి తోటి పౌరుడికి సమిష్టి వాగ్దానం అని గుర్తు చేస్తుంది.ఇది రోడ్డు భద్రతకు ప్రభుత్వం యొక్క బలమైన సంస్థాగత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ..విద్యార్థులకు తల్లిదండ్రులతో ఉన్న బంధాన్ని రవాణా శాఖ రోడ్డు భద్రతకు ఉపయోగించుకోవడానికి ఈరోజు రవాణా శాఖ రోడ్డు భద్రత ప్రతిజ్ఞా వెబ్‌సైట్ ప్రారంభించిందిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రతిజ్ఞ రాబోయే కాలంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి కారణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు నిబంధనల పాటిస్తామని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర అగ్రిమెంట్ ద్వారా విద్యార్థులతో ఉన్న వారి బాండింగ్ తో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆకాక్షించారు.ఇది ఆ÷-లైన్ లో క్షేత్ర స్థాయిలో ప్రతి మోటార్ వెహికిల్ ఉన్న వారి దగ్గరకు తీసుకుపోయి రవాణా శాఖ అధికారులు పెద్ద ఉద్యమంలో తీసుకుపోవాలి.కార్యక్రమంలో

స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య,రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్ పె÷-టటెం తదితరులు పాల్గొన్నారు.

## ఎపిలో రెడ్ బుక్ రాజ్యాంగం

న్యూఢిల్లీ: కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని వెరసి శాంతి భద్రతలు విఫలమయ్యాయని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పార్లమెంటు ఆవరణంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఏపీలో కూటమి ఆటవిక పాలనను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ ఎదుట ధర్నా చేపట్టింది. మంగళవారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఎంపీలు ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. ఏపీ శాంతి భద్రతల వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని.. అవసరమైతే రాష్ట్రపతి పాలన విధించాలని నినాదాలు చేశారు. ఇళ్లు, కార్లు తగులబెట్టడం, తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం వంటి దుశ్చర్యలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ పాలనకు బదులు సొంతంగా రూపొందించుకున్న 'రెడ్ బుక్ రాజ్యాంగం'ను అమలు చేస్తున్నట్లుగా పరిస్థితి మారిందని, దీనివల్ల ప్రజలకు, ప్రతిపక్షాలకు న్యాయం పూర్తిగా దూరమైందని తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని ఇళ్లపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఇవి కూటమి ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకు స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసులు నిస్సహాయ స్థితిలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితిపై ప్రధాని, కేంద్ర హోం మంత్రి వెంటనే జోక్యం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించాల్సిన బాధ్యత తీసుకోవాలని వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీలు డిమాండ్ చేశారు.ఏపీలో ఆటవిక పాలన కొనసాగుతోంది. ప్రతిపక్ష నేతల ఇళ్లపై దాడులు పరిపాటిగా మారాయి. కేంద్రం వెంటనే జోక్యం చేసుకోవాలి. శాంతి భద్రతలను పరిరక్షించాలి.

## శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి కార్యక్రమం

### : వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో




**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి03:**

నందికొట్కూరు మండలంలోని అగ్రికల్చర్ ల్యాబ్ లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మా) కర్నూలు జిల్లా వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, పిడి ఆత్మ శ్రీలత , ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సుజాత , నందికొట్కూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏం గిరీష్ , టెక్నికల్ ఏవో, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది. వ్యవసాయ అధికారులు రైతులకు సంబంధించిన ప్రత్యేక గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ గురించి వివరించారు. రైతులు ఈపంట నమోదు చేసుకోవడానికి ఏపీ ఎయిమ్స్ క్రాబ్ బుకింగ్ యాప్ గురించి, వివిధ పంటల క్రాప్ స్టేజి గురించి పంటల యాజమాన్యం గురించి, కిసాన్ డ్రోన్స్ గురించి వివరించి తెలియజేశారు.

## మున్సిపల్ ఏఈ. దినేష్ కుమార్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి03 :**




నందికొట్కూరు మున్సిపాలిటీలో అసిస్టెంట్ ఇంజినీర్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న బి. దినేష్ కుమార్ ఉత్తమ ఉద్యోగి అవార్డు సర్టిఫికెట్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా అందించారు. అధికారులు మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందించిన సమర్థవంతమైన సేవలకు గాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

పట్టణాభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య పనుల్లో ఏఈ.దినేష్ కుమార్ చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి,అధికారులు, సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు ఏఈ. దినేష్ కుమార్‌ను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగిస్తూ మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !



తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయారయ్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా

కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

# జీవన్ రెడ్డి వర్గీయులకు మొండిచేయి

**జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ అనుచరులకు పెద్దపీట**

**కాంగ్రెస్ తీరుతో మరోమారు తీవ్ర అసంతృప్తిలో జీవన్ రెడ్డి**



జగిత్యాల: జగిత్యాల జిల్లాలో మున్సిపల్ టిక్కెట్ల కేటాయింపు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కనుసన్నల్లోనే కేటాయించారు. ఆయన సూచించిన వారికే టిక్కెట్లు దక్కాయి. దీంతో కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మోమారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల టికెట్ల పంపిణీ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీట్ల పంపకంలో.. తన గొంతు కోశారని, కాంగ్రెస్ అధిష్ఠానం తన వర్గానికి న్యాయం చేయలేదని అనుచరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే ఎం.సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించి నట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు ఏడాదిన్నర కాలంగా సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనే ఘాటుగా విమర్శించారు. ఇప్పుడు టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ టికెట్ల కేటాయింపులో జీవన్ రెడ్డి రియాక్షన్‌పై జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ వద్ద భద్రతా ఏర్పాట్లు పెంచారు పోలీసులు. కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డి భవిష్యత్తు క్లైమాక్స్‌కు చేరుకుందనే చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి.

## సీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం

**రేవంత్ రెడ్డి విమర్శలపై మండిపడ్డ హరీష్ రావు**



హైదరాబాద్: కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు.. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారుహైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. విద్వేష రాజకీయాలకు, నరంలేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే. రేవంత్ రెడ్డినాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుందన్నారు.ఉద్యమకారుల పైకి తుపాకి ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అని ఘాటు విమర్శలు చేశారు. అధికారాన్ని ప్రజల బాగు కోసం కాకుండా, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షల కోసం వినియోగిస్తున్న నీకు అధికార దుర్వినియోగం గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అన్నారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయిన నీకు ఇవన్నీ ఎలా తెలుస్తాయి..? ఎలా అర్థం అవుతాయి రేవంత్ రెడ్డి..? నువ్వు అమెరికాలోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టమైందని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

## రైతులకు తీవ్ర ద్రోహం చేసిన మోడీ

**ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై అఖిలేశ్ విమర్శలు**

న్యూఢిల్లీ:భారత్ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఒప్పందంతో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం దేశ రైతులకు తీవ్ర ద్రోహం చేసిందని ఆయన ఫైర్ అయ్యారు. ఈ ఒప్పందం వల్ల అమెరికా వ్యవసాయోత్పత్తులకు భారత్ మార్కెట్‌ను తెరవడం.. దాదాపు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ద్రోహం చేసినట్లేనని ఆయన ఆరోపించారు. ఈమేరకు ఆయన మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'రైతులపై బిజెపి మళ్లీ దాడి చేసింది. ఈ ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. ఈ ఒప్పందం చేసుకోవాలని మీపై జరిగిన ఒత్తిడి ఏమిటి? అమెరికన్ వ్యవసాయోత్పత్తులు, ఆహార ధాన్యాలకు భారతదేశ మార్కెట్లను తెరవడం మన దేశ రైతులను మోసం చేయడమే. ఇప్పటికే దేశంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్ర్యానికి ముందే బిజెపి సభ్యులు, వారి మిత్రపక్షాలు విదేశీయుల ఏజెంట్లుగా ఉన్నారు. నేటికీ వారు విదేశీ ఏజెంట్లుగానే ఉన్నారు. బిజెపి సభ్యులు, వారి మిత్రులు పదేపదే స్వావలంబన, స్వదేశీ గురించి మాట్లాడతారు. అలాంటిది.. దేశ ఆర్థిక వ్యవస్థను మోసం చేసినందుకు, అమెరికాతో ఒప్పందం చేసుకునేందుకు వారు ఎంత కమిషన్ సంపాదించారో ప్రజల్లోకి వెళ్లి చెప్పాలి' అని ఎక్స్ పోస్టులో అఖిలేష్ నిలదీశారు. అలాగే బిజెపి అనుసరిస్తున్న విధానాలు రైతులపై మాత్రమే కాకుండా దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాలపై కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఎందుకంటే ఆహార ధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తుల నుండి లాభాలు ఆర్జించడానికి దారితీస్తుంది. దీనివల్ల కొత్తగా మధ్యవర్తులు ఆవిర్భవిస్తారు. ఫలితంగా అన్ని ఆహార పానీయాలు మరింత ఖరీదవుతాయి. అదే సమయంలో బిజెపీ ఈ కంపెనీల నుండి విరాళాలను కూడా సేకరిస్తుంది. దీనివలన ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయి. క్రమంగా ఇది మన రైతుల వ్యవసాయాన్ని, వారి ఆదాయాన్ని తగ్గిస్తుంది. వారి భూమిని ధనవంతులకు, కార్పొరేషన్లకు అమ్మవలసి వస్తుంది. భూమిని స్వాధీనం చేసుకోవమే బిజెపి, వారి మిత్ర పక్షాల అంతిమ లక్ష్యం అని అఖిలేష్ ఎక్స్‌లో తీవ్రంగా విమర్శించారు.

## ఎకరా భూమి కోసం దారుణం

అనంతపురం: అనంతపురం జిల్లాలోని శింగనమల మండలం తరిమెల గ్రామంలో దారుణ ఘటన జరిగింది. ఆస్తి వివాదాల నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అత్యంత అమానుషంగా హత్యకు గురయ్యారు. తరిమెల గ్రామానికి చెందిన నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నల్లప్ప మరణించిన తర్వాత ఆయనకు సంబంధించిన ఆస్తి పంపకాల విషయంలో మొదటి భార్య పిల్లలకు, రెండవ భార్యకు మధ్య గత కొంతకాలంగా తీవ్ర వివాదాలు నడుస్తున్నాయి. ఈ వివాదాలే ఇప్పుడు హత్య వరకు దారితీశాయి. నల్లప్ప రెండవ భార్య యల్లమ్మ(38) స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్నారు. యల్లమ్మ సహా ఆమె కుమారుడు చిన్నా(22)లను దారుణంగా చంపేశారు.

కొద్ది కాలం నుండి ఆ ఎకరా పొలంలో మాకూ సగం కావాలంటూ పెద్ద భార్య లక్ష్మీదేవి కొడుకులు ఇద్దరు ఎల్లమ్మతో గొడవ పడుతుండేవారు. ఆ గొడవల వల్ల సోమవారం అర్ధరాత్రి సమయంలో ముందస్తు ప్లాన్‌తో ఎల్లమ్మ ఆమె కొడుకు చిన్న ఇద్దరు ఇంటిలో నిద్రిస్తున్నప్పుడు ఒక్కసారిగా లక్ష్మీదేవి కొడుకులు ఓంకార్, జగజ్జీవన్ ఇద్దరూ వేటకొడవళ్ళతో వచ్చి ఎల్లమ్మ కొడుకును నరికారు. ఎల్లమ్మను వెంటాడి ఆమె తల నరికి తలను తీసుకొని గ్రామంలో ఉన్న నాగుల కట్ట మీద పెట్టి ఎవరైనా రండిరా ..! అంటూ పెద్దగా కేకలు వేస్తూ

లక్ష్మీదేవి కుమారులు రెచ్చిపోవడంతో గ్రామ ప్రజలు భయపడి ఇంటిలో నుంచి బయటికి ఎవరు కూడా రాలేకపోయారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి గాలిస్తున్నారు. మొదటి భార్య కుమారులే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమిక సమాచారం. భూమి లేదా ఇతర ఆస్తుల పంపిణీలో తలెత్తిన ఘర్షణలే ఈ జంట హత్యలకు ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల విచారణ ప్రకారం..

హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు తరిమెల గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ రెండు హత్యలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ కలహాలు ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జమాఖర్చులపై నిఘా

నిజామాబాద్:మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ కావడంతో ఎవరు బరిలో ఉన్నారన్నది ప్రకటించనున్నారు. పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్‌ను నిర్వ హిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు మీ ఖర్చులో చూపించారా?, సోష ల్ మీడియా ఖర్చు చేపించారా? ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడుతున్నారు? అనుమతి తీసుకున్నారా? వాహనాలపై ఫ్లెక్సీలు అనుమతి మేరకే ఉన్నాయా? ర్యాలీలు, రోడ్ షోలు అనుమతి తీసుకున్నారా? తదితర వాటిని తనిఖీ చేస్తారు. కనుక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశిరచిన నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే ఉండడంతో బరిలో నిలిచన అభ్యర్థులు హైరానా పడుతున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితిపై ఎన్నికల అధికారులు లెక్కింపు చేపట్టనున్నారు. పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ.2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ.3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ.4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ.5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సోషల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక చూపించాలి. ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికి అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది.

ఉత్తేజిత దినపత్రిక

# అక్రమ కబ్జా ప్రయత్నాలపై జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిన చట్టబద్ధ యజమాని పిట్టా జ్యోతి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 3 మంగళవారం పట్టణం మిలటరీ కాలనీ పరిధిలోని సర్వే నెం. 574/1, ప్లాట్ నెం.13ను శ్రీమతి పిట్టా జ్యోతి 2019 సంవత్సరంలో పూర్తి చట్టబద్ధ రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేశారు. ఈ స్థలానికి సంబంధించిన అన్ని రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డులు, పన్ను చెల్లింపులు ఆమె పేరునే చెల్లుబాటు అవుతున్నాయి.ఈ చట్టబద్ధ యాజమాన్యం ఉన్నప్పటికీ, తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా స్థలాన్ని కబ్జా చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలపై ఆమె నిన్న జిల్లా కలెక్టర్ గారిని స్వయంగా కలిసి ఫిర్యాదు చేశారు.చట్టాన్ని గౌరవించే పౌరురాలిగా తన హక్కులను కాపాడాలని, అక్రమ కబ్జాదారుల ఆగడాలను తక్షణమే అరికట్టాలని, చట్టబద్ధ యజమానులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ గారిని ఆమె వినయపూర్వకంగా వేడుకున్నారు.

# ఫిబ్రవరి 7వ తేదీన ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 3 మంగళవారం ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలగట్ల గ్రామం ముఖ్యమంత్రి ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గారితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పరిశీలించారు. సీఎం హెలిప్యాడ్, ప్రజావేదిక, రైతులతో ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. కార్యక్రమాలన్నీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజేపీ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామ సమీపంలోఉన్న మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల పాఠశాల ఒ జూనియర్ కళాశాల( బాలురు )ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రామమోహన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.అయన మాట్లాడుతూ…5 తరగతి ప్రవేశ పరీక్ష బ్యాక్ లాగ్ 6,7,8 తరగతులు, ఇంటర్ ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 4 నుండి మర్చి4 వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.పూర్తి వివరాలకు ఎయజూఖజూఎఎషతీవఅం.ఖజూఎట-ంం.ఱఅ ను సంప్రదించాలని అయన సూచించారు.

## జిల్లాస్థాయి స్థానిక సంస్థ ఎన్నికల సన్నాహక సమావేశం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 3 మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా స్థానిక సంస్థల సన్నాహక సమావేశం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర భాయిచార కన్వీనర్ బోయ రవికుమార్ పాల్గొన్నారు . జిల్లా ఇన్చార్జి గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు లిస్థానిక సంస్థ ఎన్నికల గురించి మాట్లాడడం జరుగింది . జనవరి 29వ తేదీ జరిగినటువంటి రాష్ట్రస్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం గురించి వివరిస్తూ గ్రామస్థాయికి బహుజన సమాజ్ పార్టీని తీసుకెళ్లే విధంగా కార్యాచరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ వార్డు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, కౌన్సిలర్, ఎన్నికల్లో పార్టీ ఎంత బలంగా ఉంటే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో ఎదురుకోవడానికి బలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, దీూఖీ జోనల్ ఇంచార్జ్ బొగ్గుల హనుమన్న, నియోజకవర్గ అధ్యక్షులు బంగారప్ప, ఫయాజ్, యాకోబు, నియోజకవర్గ మండల స్థాయి నాయకులు చంద్ర, బాలు, లక్ష్మన్న, అబ్రహం, మాలపల్లి సుధా, గిరి, చిన్న మహదేవ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# శ్రీశైలం శ్రీశ్రీశ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్నదాన సత్రానికి 60 క్వింటాళ్ల బియ్యం అందజేత

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 3 మంగళవారం లిమహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం శ్రీశ్రీశ్రీ అఖిలభారత కురువంశ నిత్యాన్నదాన సత్రంలో అన్నదానం నిమిత్తం ఎమ్మిగనూరు శ్రీ భీరలింగేశ్వర వెల్ఫేర్ కమిటీ మరియు కురువ సంఘం ఆధ్వర్యంలో 60 క్వింటాళ్ల బియ్యం అందజేయడం జరిగింది.ఈ బియ్యాన్ని ఎమ్మిగనూరు మండలం చెన్నాపురం, ఎర్రకోట, గోనేగండ్ల మండలం పిల్లిగుండ్ల, అల్వాల గ్రామాల నుంచి భక్తుల సహకారంతో సేకరించగా, మొత్తం 120 బియ్యం బస్తాలను ఈరోజు రెండు వాహనాల ద్వారా శ్రీశైలానికి తరలించారు.ఈ పవిత్ర కార్యానికి సహకరించిన దాతలకు, కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసార్ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండలం కురువ సంఘం నాయకులు ఎర్రకోట అంపయ్య,ఖ ు ఉరుకుందు, డిగ్రీ కాలేజ్ మద్దిలేటి సార్ మసీద్ పురం ఆంజనేయ్య, ఎర్రకోట వెంకటరాముడు,బాపురం వెంకటాయుడు, బోడబండ హనుమంతు,ఖ రాము,మెకానిక్ బీరప్ప,ఖ.+.మల్లయ్య, మేకల మల్లయ్య,ని.వెంకటేశు ,గార్లదిన్నె రామంజి,దైనందిన్నె ఈరన్న,ఎర్రకోట నాగేష గోనెగండ్ల మండలం కురువ సంఘము నాయకులు పిల్లిగుండ్ల నాగన్న, కి.రంగస్వామి,ని శ్రీను, రామకృష్ణ,ని.మద్దిలేటి సర్పంచు (బాషా), గోపాలు,ఖ. నరసింహుడు,ఖ.బల రాముడు తదితరులు పాల్గొన్నారు.

# శాతనకోట గ్రామంలో 345 మంది రైతులకు రాజముద్రతో







**పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ**

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య,**

**మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 03 :**

నందికొట్కూరు నియోజకవర్గంమండలంశాతనకోట గ్రామంలో మన ఆస్తి మన హక్కు అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి , తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలసి 345మంది కి శాతనకోట రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, వాటిలో తప్పులుంటే తహసీల్దార్ కార్యాలయం వెళ్లి సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.. భూ యజమానులకు, రైతులకు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పుస్తకాలను పూర్తిగా తొలిగించి, ప్రభుత్వ ఈరోజు, రాజ్యముద్రతో కూడిన రెవిన్యూ పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అన్నారు..

అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శాతనకోట గ్రామానికి చెందిన టి రాధమ్మ కి 15800/- రూపాయలు మంజూరైన చెక్కును ఎమ్మెల్యే గిత్త జయసూర్య

మండల కన్వీనర్ మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీటీసీ చిన్న సుబ్బయ్య, భూ సర్వే డిటి సత్యనారాయణ, టిడిపి నాయకులు శంకర్ గౌడ్, తిమ్మారెడ్డి చింతకుంట నారాయణ, అక్బర్ బాషా, సలీం, రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు,కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు కు రెగ్యులర్ తహసిల్దార్ నియమించాలి

**అవినీతి,అక్రమాలకు,దోపిడికి కేరాఫ్ అడ్రస్ తాహసిల్దార్ కార్యాలయం**

**కబ్జాల నుండి పేదల స్థలాలను కాపాడాలనీ ధర్నా:సిపిఐ**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఫిబ్రవరి 3 మంగళవారం ఎమ్మిగనూరు కు రెగ్యులర్ తహసిల్దార్ లేక ఆ కార్యాలయం అవినీతి, దోపిడీ,అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని, లిసిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న తెలిపారు.

సోమవారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరుకు రెగ్యులర్ తాహసిల్దార్ ను నియమించాలని, పట్టణంలో పేదల స్థలాలలు కబ్జాకు గురి కాకుండా కాపాడాలంటూ ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం సోమప్ప సర్కిల్లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని లిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమయుల్లా,సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ మరియు మండలానికి సంబంధించి రెగ్యులర్ తహసిల్దార్ లేక ఇన్చార్జి తహసిల్దార్ ను నియమించి పరిపాలన కొనసాగించడం చాలా దురదృష్టకరమని, ఇన్చార్జి ఉండడం పెద్దగా ఒరిగేది ఏం లేదని,ప్రజలు వారి అవసరాలకు నిమిత్తం కార్యాలయానికి వస్తే కనీసం సంతకాలు చేయడానికి కూడా అధికారులు స్పందించడం లేదని వారు తెలిపారు.

లిఅవినీతి రాజమేలుతున్న తాహసిల్దార్ కార్యాలయం పట్టణంలో గతంలో ఇచ్చిన ప్రభుత్వ స్థలాలను కొందరు అమ్ముకుంటున్నారనీ,పట్టా మార్పునకు రూ.20 వేల నుంచి రూ.50వేల వరకు తీసుకుంటున్నారనీ ,ఇటీవల పట్టా మార్పునకు ఓ నిరుపేద వెళ్తే రూ.20వేలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోవడంతో నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు.

చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని విలువైన ఇంటి స్థలాలు, భూము భూముల వివరాలు తప్పుగా నమోదు చేయడం, మార్చడం వంటి ప్రక్రియ గుట్టుగా సాగుతోంది. వీటిని సరి చేయా లంటే విలువను బట్టి వేల నుంచి లక్షల వరకు వసూలు చేయడం జరుగుతుందని రైతులు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

రెవెన్యూ అధికారులు, సిబ్బంది భూ మార్పుల వల్ల పట్టణంలో ఖాళీ స్థలాలు ఉన్నా.. ముఖ్యంగా మధ్యతరగతి, నిరుపే దలు ఆందోళనకు గురవుతున్నారు.గ్రామాల్లో వీఆ ర్వోలు అందుబాటులో ఉండరు. సమావేశాలని, శిక్షణ అని మండల కార్యాలయంలోనే అధికంగా ఉంటారు. పనుల నిమిత్తం వచ్చే వారికి బిజీగా ఉన్నామని పని చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. కార్యాలయం పని సమయం ముగిసిన తర్వాతనే చేయి తడిపిన వారికి పనులు చేస్తారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

దొర్లిన తప్పులను సరి చేసేందుకు సర్వేయర్లు భూమి విస్తీర్ణం, విలువను బట్టి రూ.10వేల నుంచి రూ.30వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతు న్నాయి. వీఆర్వోలు కొందరు రాజకీయంగా పైరవీలు చేస్తూ ప్రతి పనికి రైతులు, లబ్ధిదారుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. దాదాపు రెండు సంవత్స రాల క్రితం ఏసీబీ దాడుల్లో కార్యాలయంలో నగదు తీసు కుంటూ ఇద్దరు సిబ్బంది పట్టుబడినా అవినీతి తగ్గడం లేదన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలో పేదల స్థలాలు కబ్జాల నుండి కాపాడాలని గతంలో ఎప్పుడు లేకుండా కూటమి ప్రభుత్వంలో కబ్జాలు అధికమయ్యాయని కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కబ్జాదారుల కొరలు పీకాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్, సిపిఐ నాయకులు దాదావలి, మల్లికార్జున గౌడ్,బిజి విరుపాక్షి, బీపీ వెంకటేష్, మాలిక్,కాజా,తిమ్మ గురుడు, విజయేంద్ర, హనుమంతు, ఇస్మాయిల్,నరసింహులు, వెంకటేష్,ఆంజనేయ,నరసప్ప, రఫీక్,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రాజెక్టుల్లో కోట్ల కుంభకోణం -- వైసీపీపై ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జయసూర్య తీవ్ర విమర్శలు..

**నందికొట్కూర్ ఉత్తేజిత ప్రతినిధి ఫిబ్రవరి 03**



నంద్యాల జిల్లా, నందికొట్కూరు:

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు ఎమ్మెల్యే జయసూర్య వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. రాయలసీమ అభివృద్ధి పేరుతో భారీ అవినీతి జరిగిందని, వైసీపీ నాయకులు సుమారు ?700 కోట్ల వరకు అక్రమాలకు పాల్పడ్డారని వారు విమర్శించారు.

ప్రాజెక్టులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, భూమిపై పనుల జాడ కూడా కనిపించడం లేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులకు సరైన నిధుల కేటాయింపు లేకపోయిందని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే రాయలసీమ ప్రాజెక్టుల కోసం ?200 కోట్ల నిధులు విడుదల చేసినట్టు తెలిపారు.తిరుపతిలో కల్తీ లడ్డూల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, నెయ్యి బదులుగా రసాయనాలు వాడారనే ఆరోపణలు భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి గట్టి తీర్పు ఇచ్చారని, 150 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారని గుర్తు చేశారు. “రాబోయే రోజుల్లో ప్రజలు వైసీపీకి పూర్తిగా రాజకీయంగా గుడ్‌బై చెప్పే పరిస్థితి వస్తుంది” అని వ్యాఖ్యానించారు.

స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు జైలులో ఉంచడం రాజకీయ కక్షసాధింపుకే నిదర్శనమని విమర్శించారు.

“వైసీపీ చేసిన తప్పుల భారం ఇప్పుడు ప్రజలపై పడింది. రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే మా లక్ష్యం” అని తెలిపారు.

## కలుగొట్ల గ్రామంలో కొండమ్మ వాగు చెరువును సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి

## రాయలసీమ లో నీటి కొరత లేదని క్షేత్రస్థాయిలో వాస్తవాలు వెల్లడించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







ఎమ్మిగనూరు ఫిబ్రవరి 3 మంగళవారం మండలం కలుగొట్ల గ్రామ పరిధిలోని కొండమ్మ వాగు చెరువును ఎమ్మెల్యే గౌ. డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చెరువులో నీటి లభ్యత, సాగునీటి వినియోగం, సాగు కార్యకలాపాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లిరాయలసీమలో నీటి కొరత ఉందని వైసీపీ చేస్తున్న ప్రచారం పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదే తప్ప వాస్తవాలకు దూరమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఉన్న లికాలువలు, చెరువులు, రిజర్వాయర్లు, లిఫ్ట్ సాగునీటి వ్యవస్థల ద్వారా రైతులకు సరిపడా సాగునీరు అందుబాటులో ఉందని పేర్కొన్నారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను వెంటనే పునఃప్రారంభించాల్సిందే అన్న వైసీపీ వాదన, ఇప్పటికే పనిచేస్తున్న పలు సాగునీటి ప్రాజెక్టులను విస్మరించడం తప్ప మరొకటి కాదన్నారు. గత వైసీపీ పాలనలో సాగునీటి పనులను నిలిపివేసి, తరువాత రాజకీయ లాభాల కోసం ఆందోళనలు చేశారని విమర్శించారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ, లిరూ.12,441 కోట్ల విలువైన సాగునీటి పనులను అమలు చేసి, పునరుద్ధరించి, రైతులకు నీటి భరోసా కల్పించిందని తెలిపారు. ఇది నినాదాల రాజకీయమా లేక క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న నీటిమట్టాలు, సాగు భూములా అన్నది ప్రజలే గమనిస్తున్నారని అన్నారు.ఇది మాటల పోరాటం కాదు… ఇది కనిపిస్తున్న నీరు, సాగుతున్న పొలాలు, రైతుల నమ్మకం వర్సెస్ రాజకీయంగా సృష్టించిన కల్పిత సంక్షోభం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, కూటమి నేతలు, స్థానిక టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్‌లో కారు కొంటున్నారా?




మీరు బ్యాంకు లోన్ తీసుకుని లేదా ఇతర ప్రైవేట్ ఫైనాన్స్‌లో కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? అయితే, మీకో హెచ్చరిక. కారు కొనేటప్పుడు బాగానే ఉన్నా తర్వాత అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. కారు ఆన్-రోడ్ ధర ఆధారంగా బడ్జెట్ రూపొందించుకోవాలని నిపుణుల సలహా. అందుకు 20/4/10 రూల్ పాటించాలంటున్నారు. ఈ రూల్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం. ప్రస్తుతం రోజుల్లో ప్రతి ఒక్కరు సొంత కారు ఉండాలని కలలుగంటున్నారు. ఒకప్పుడు కారు అంటే లగ్జరీగా భావించేవారు. కానీ ఇప్పుడు అది ఒక అవసరంగా మారిపోయింది. దీంతో తమకంటూ ఓ చిన్న కారైన ఉండాలని భావిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. కారు కొనుగోలు అంత సులభమేమీ కాదని చెప్పవచ్చు. కానీ, బ్యాంకులు, ఇతర ఫైనాన్షియల్ సంస్థలు వాహన రుణాలు అందిస్తున్నాయి. తక్కువ వడ్డీకే లోన్ లభిస్తున్న కారణంతో చాలా మంది ఎలాంటి ఆలోచన లేకుండా కారును ఇంటికి తెచ్చుకుంటున్నారు. సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా ఇలా చేయడం ద్వారా ముందు ముందు ఇబ్బందులు పడాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కారు, ఈఎంఐలు కట్టలేక బ్యాంక్ వేలం వేసే పరిస్థితులు వస్తాయని చెబుతున్నారు. కారు కొనేముందు మన బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు చేయడం మంచిది. కారు అనేది డిప్రిసియేషన్ ఎసెట్. కాలగడుస్తున్న కొద్దీ దాని విలువ తగ్గిపోతుంది. అందువల్ల భారం కాదు, ఖర్చును భరించగలం అనుకున్నప్పుడే కారు కొనాలి. అందుకు 20/4/10 రూల్ పాటించాలని సూచిస్తున్నారు. బ్యాంకులో లోన్ తీసుకుని కారు కొనుగోలు చేసే వారు బడ్జెట్‌ను నిర్ణయించేందుకు కొన్ని రూల్స్ సహాయాపడతాయి. అందులో ముఖ్యమైనది 20/4/10 థంబ్ రూల్. ఈ నియమం ప్రకారం.. కారు ఆన్ రోడ్ ధరలో 20 శాతం డౌన్‌పేమెంట్‌గా మీ పొదుపు నుంచి చెల్లించగలగాలి. రుణం మొత్తం టెన్యూర్ గరిష్ఠంగా 4 ఏళ్లలోపు ఉండాలి. తిరిగి చెల్లింపుల కోసం ఎంచుకునే ఈఎంఐ మీ నెలవారీ ఆదాయంలో 10 శాతానికి మించకూడదు. ఈ విధంగా మీరు మీ బడ్జెట్‌ను నిర్ణయించుకున్నట్లయితే ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

ఉదాహరణకు.. మీ శాలరీ నెలకు రూ.1 లక్ష అనుకుందాం. అంటే వార్షిక ఆదాయం రూ.12 లక్షలు అవుతుంది. మీరు కొత్త కారు కోనుగోలు చేయాలనుకున్నప్పుడు ఓ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. కారు ఆన్ రోడ్ ధర రూ. 6 లక్షల లోపు ఉండాలి. థంబ్ రూల్ ప్రకారం.. కారు కొనుగోలు విలువలో 20 శాతం అంటే రూ.1.2 లక్షలను డౌన్ పేమెంట్‌గా చెల్లించాలి. మిగిలిన రూ.4.8 లక్షలు లోన్ తీసుకోవచ్చు. నెలవారీ ఈఎంఐ దాదాపు రూ.10 వేలు ఉండేలా చూసుకోవాలి. ప్రస్తుతం చాలా బ్యాంకులు 7.5 శాతం నుంచి 8 శాతం వడ్డీతో కారు లోన్ ఆఫర్ చేస్తున్నాయి. కాబట్టి 4 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుంటే సరిపోతుంది. రూ.4.8 లక్షల లోన్‌ని 8 శాతం వడ్డీ రేటుతో 4 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే మీరు చెల్లించాల్సిన ఈఎంఐ రూ.11,718 అవుతుంది.

# ఇక సేమ్‌డే సెటిల్మెంట్.. ఎప్పటి నుంచంటే?

స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న వారికి అదిరే శుభవార్త అందించింది రెగ్యులేటరీ సంస్థ సెబీ. షేర్ల క్రయవిక్రయాలకు సంబంధించి అదే రోజున సెటిల్మెంట్ చేయనున్నట్లు తెలిపింది. ఈ సదుపాయం అందుబాటులోకి ఎప్పటి లోపు తీసుకొస్తామనే విషయంపై సెబీ ఛైర్‌పర్సన్ తాజాగా వెల్లడించారు. ఆ వివరాలు తెలుసుకుందాం. ఒకప్పుడు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయడం ఎంతో క్లిష్టమైన ప్రక్రియగా ఉండేది. కానీ, ఇప్పుడు చాలా సులభంగా మారిపోయింది. దీంతో లక్షల మంది నిత్యం ట్రేడింగ్ చేస్తున్నారు. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సౌలభ్యం కోసం స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) కొత్త కొత్త సౌకర్యాలను అమలుతోకి తీసుకొస్తోంది. ఇన్వెస్టర్ల రక్షణతో పాటు వారికి మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అనేక కీలక మార్పులు చేపడుతోంది. షేర్ల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన సెటిల్మెంట్ సమయాన్ని మరింత తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. లావాదేవీలు జరిగిన రోజునే సెటిల్మెంట్ పూర్తయ్యే సమయం దగ్గరలోనే ఉందని పేర్కొంది. షేర్లు కొనుగోలు చేసే వారికి ఇది శుభవార్త అని చెప్పవచ్చు.



మార్చి 2024 నాటికి దేశీయ స్టాక్ మార్కెట్లలో నిర్వహించే ట్రేడ్‌లను అదే రోజు సెటిల్‌మెంట్ పూర్తి చేసేందుకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించినట్లు సెబీ చీఫ్ మాధబీ పూరీ బచ్ వెల్లడించారు. శనివారం జరిగిన సెబీ బోర్డు సమావేశం తర్వాత ముంబైలో విలేకరులతో మాట్లాడారు మాధబీ పూరీ బచ్. ట్రేడింగ్ జరిగిన రోజునే సెటిల్మెంట్ పూర్తి చేసేందుకు మార్కెట్ మౌలిక సదుపాయాలు, బ్రోకరేజీలకు అధునాత సాంకేతికత అవసరమని అభిప్రాయపడ్డారు. దీని తర్వాత సెబీ తక్షణ సెటిల్మెంట్ వైపు అడుగులు వేస్తుందని చెప్పారు. ' స్టాక్ మార్కెట్లలో ఉన్న వారు ప్రస్తుతం ప్రారంభించాలని.. ఆ తర్వాత తక్షణ సెటిల్మెంట్ వైపు వెళ్లాలని సూచిస్తున్నారు. అయితే తక్షణ సెటిల్మెంట్ అందుబాటులోకి రావటానికి మరో ఏడాది సమయం పడుతుంది. 2025లో పెట్టుబడిదారులు మరింత వేగవంతమైన సెటిల్మెంట్ వ్యవస్థను చూస్తారు.' అని పేర్కొన్నారు సెబీ చీఫ్ మాధబీ పూరీ బచ్. ఈ ఏడాది జనవరి నుంచే ఇండియన్ స్టాక్ మార్కెట్లలో సెటిల్మెంట్ పద్ధతి కి మారింది. అంటే ట్రేడింగ్ జరిగిన మరుసటి రోజునే ట్రాన్సాక్షన్ల సెటిల్మెంట్ పూర్తవుతుంది. సేమ్ డే ఈక్విటీ మార్కెట్ ట్రేడ్‌ల సెటిల్‌మెంట్‌ను అనుమతించే మార్కెట్ రెగ్యులేటర్ ప్రణాళిక ఆఫ్‌షోర్ పెట్టుబడిదారుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీంతో ట్రేడింగ్ ఖర్చు పెరుగుతోంది. ఎందుకంటే అదే రోజులో లావాదేవీలు జరిపి, వ్యాపారాన్ని సెటిల్ చేయడానికి ఒక విదేశీ పెట్టుబడిదారుడు ట్రేడ్‌కు ఒక రోజు ముందర నిధులను భారతీయ రూపాయిలలోకి మార్చవలసి ఉంటుంది.



# టాటాల కంపెనీ షేరు..

దేశంలో టాటా గ్రూప్ కంపెనీలపై ఇన్వెస్టర్లకు ఎంతో నమ్మకం ఉంటుంది. అలాంటి గ్రూప్ నుంచి వచ్చిన ఓ కంపెనీ స్టాక్ మదుపరులకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చింది. రూ.10 వేలను ఏకంగా రూ.1.40 లక్షలు చేసింది. మరి ఆ స్టాక్ వివరాలేంటో తెలుసుకుందాం. దేశీయ స్టాక్ మార్కెట్లలో టాటా గ్రూప్ కంపెనీ షేర్లకు మంచి డిమాండ్ ఉంటుంది. కచ్చితమైన రిటర్న్స్ అందిస్తాయమని ఇన్వెస్టర్లు నమ్ముతుంటారు. అలాంటి టాటా గ్రూప్‌నకు చెందిన టైటాన్ తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చింది. ఇటీవలే ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ. 3 లక్షల కోట్ల మార్క్‌ను దాటింది. గత 10 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ కంపెనీ స్టాక్ భారీగా పెరిగింది. ఆ వివరాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం. టాటా గ్రూప్ కంపెనీ టైటాన్ షేర్లు గత 10 ఏళ్ల కాలంలో ఏకంగా 1400 శాతం మేర పెరిగాయి. ఒక పెట్టుబడిదారు ఇందులో 10 ఏళ్ల క్రితం రూ. 10 వేలు పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే.. ఇప్పుడు వాటి విలువ రూ. 1. 40 లక్షలు అవుతుంది. అదే దశాబ్దం క్రితం రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే రూ. 14 లక్షలు లాభం వస్తుంది. అలాగే గత 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ కంపెనీ షేర్లు కొన్న వారి సంపదను మూడు రెట్లకుపైగా పెంచింది. అయితే గత ఏడాది కాలంలో కాస్త తగ్గినప్పటికీ 30 శాతం రిటర్న్స్ ఇచ్చింది. అయినప్పటికీ నిఫ్టీ బెంచ్‌మార్క్ వృద్ధి 7 శాతాన్ని దాటింది.

టైటాన్ అనేది వివిధ ఉత్పత్తులను అందించే కన్స్యూమర్స్ గూడ్స్ కంపెనీ. భారత్‌లో ఈ కంపెనీ ప్రధానంగా గడియారాలు, జువెలరీ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఎక్కువ మందికి టైటాన్ అంటే వాచ్‌లు గుర్తొస్తుంటాయి. గడియారాలు, నగలతో పాటు ఐకేర్ సెగ్మెంట్స్‌లో సేవలందిస్తోంది. ఈ కంపెనీ ఈపీఎస్ ట్రేయిలింగ్ 12 మంత్ టీటీఎంపై 38 శాతంగా ఉంది. ప్రస్తుతం ఈ కంపెనీ పీఈ వాల్యూ 88. 6 వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీలో ఉన్న షేర్ హోల్డర్ల ప్యాటర్న్ ప్రకారం.. 52. 9 శాతం ప్రమోటర్ల చేతిలో ఉంది. మిగిలిన 42. 1 శాతం పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద ఉంది. మళ్లీ పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్స్ 5.28 శాతం వాటా కలిగి ఉండగా.. విదేశీ పెట్టుబడి దారులు 18. 2 శాతం కలిగి ఉన్నారు. సెప్టెంబర్ 30, 2023 తో ముగిసిన రెండో త్రైమాసికంలో ఈ కంపెనీ నెట్ ప్రాఫిట్ 10 శాతం మేర పెరిగి రూ. 940 కోట్లుగా నమోదు చేసింది.



# ఈ బ్యాంక్‌లో వడ్డీ రేట్లు పెంపు.. ఎక్కువ లాభం!

మీరు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుంటున్నారా? అయితే మీకో గుడ్‌న్యూస్. ప్రముఖ బ్యాంక్ వివిధ టెన్యూర్లపై ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు పెంచింది. అలాగే గరిష్ఠంగా 8 శాతం మేర వడ్డీ ఇస్తోంది. ఈ క్రమంలో ఎందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభమో తెలుసుకుందాం. బ్యాంకులో డబ్బులు దాచుకుని అధిక వడ్డీ రేట్లు పొందాలను భావిస్తున్న వారికి ఇదే మంచి తరుణం. దేశీయ దిగ్గజ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఆర్‌బీఎల్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచింది. పెంచిన వడ్డీ రేట్లు నవంబర్ 24, 2023 నుంచి అమలులోకి వచ్చినట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన టెన్యూర్ డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచుతున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఆర్‌బీఎస్ బ్యాంకులో 7 రోజుల నుంచి 10 ఏళ్ల టెన్యూర్ గల డిపాజిట్లపై 3.5 శాతం నుంచి 8.00 శాతం వరకు వడ్డీ అందిస్తోంది. అందులో.. 546 రోజుల నుంచి 24 నెలల లోపు డిపాజిట్లకు గరిష్ఠంగా 8.00 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 8.50 శాతం వడ్డీ అందిస్తోంది. ఆర్‌బీఎల్ బ్యాంకు లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు 7 రోజుల నుంచి 14 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 15 రోజుల నుంచి 45 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4.00 శాతం వడ్డీ ఇస్తోంది. 46 రోజుల నుంచి 90 రోజుల టెన్యూర్ కలిగిన డిపాజిట్లపై 4.50 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.



# తీవ్ర ఉత్కంఠ నడుమ..

బాంబులు, ఫిరంగుల మోతతో గత 50 రోజులుగా దద్దరిల్లిన గాజా నగరంలో ప్రస్తుతం కాస్త తెరిపినిచ్చింది. హమాస్, ఇజ్రాయేల్ మధ్య కాల్పుల విరమణతో పాటు బందీల విడుదలకు అంగీకారం కుదిరింది. దీంతో నాలుగు రోజులు కాల్పులను ఆపేయాలని నిర్ణయించారు. తమ వద్ద బందీలుగా ఉన్నవారిలో 50 మందిని విడుదల చేయడానికి హమాస్.. 150 మంది పాలస్తీనా ఖైదీలను వదిలిపెట్టాలని ఇజ్రాయేల్ ఒప్పుకున్నారు. ఇందులో భాగంగా బందీల విడుదల ప్రక్రియ శుక్రవారం మొదలయ్యింది. హమాస్ చెరలోని బందీల విడుదల కొనసాగుతోంది. కొద్ది గంటల జాప్యం అనంతరం రెండో విడతలో 17 మంది బందీలను విడుదల చేసింది. 14 మంది ఇజ్రాయేలీలు, నలుగురు థాయ్ పౌరులు సహా 17 మంది ఆదివారం ఇజ్రాయేల్‌కు చేరుకున్నారు. వీరిని రఫా సరిహద్దుల వద్ద అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీకి అప్పగిస్తున్న ఫుటేజ్ స్థానిక మీడియాలో ప్రసారం అవుతోంది. విడుదలైన ఇజ్రాయేలీ పౌరుల్లో ఆరుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు, ఓ టీనేజర్ ఉన్నట్టు ఇజ్రాయేల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు కార్యాలయం ప్రకటించింది.

గాజాకు మానవతా సాయం అందజేయడంలో తాత్సారం అసంతృప్తితో ఉన్న హమాస్.. బందీల విడుదలకు వెనుకాడింది. దీంతో అనుకున్న సమయానికి బందీల విడుదల కావడం లేదు. తొలి విడతలో శుక్రవారం 24 మందికి హమాస్ విముక్తి కల్పించగా.. ఇజ్రాయేల్ జైలు నుంచి 39 మంది పాలస్తీనా పౌరుల్ని విడుదల చేసింది. ఈ ప్రక్రియ సజావుగా సాగింది. థాయ్‌లాండ్‌కు చెందిన 10 మంది, ఓ ఫిలిప్పీన్స్ జాతీయుడు హమాస్ చెర నుంచి విడుదలయ్యారు. బందీలకు ప్రస్తుతం స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బందీలు కోలుకుంటున్నారని, వారిని కుటుంబాలకు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇజ్రాయేల్ సైన్యం వెల్లడించింది. అయితే, రెండో దశలో శనివారం 14 మందిని హమాస్.. ఇజ్రాయేల్ 40 మందికిపైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాల్సి ఉంది. ఖతార్, ఈజిప్టు మధ్యవర్తిత్వం తో హమాస్, ఇజ్రాయేల్ మధ్య నాలుగు రోజుల కాల్పుల విరమణ, బందీల విడుదలపై ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా 50 మంది బందీలను హమాస్.. 150 మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయేల్ విడుదల చేయాలని అంగీకరించాయి. ఈ క్రమంలో శుక్రవారం నుంచి బందీల విడుదల ప్రక్రియ మొదల య్యింది. శనివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత రెండో దశలో 17 మందిని హమాస్ అప్పగించగా.. 33 మంది మైనర్లు సహా 39 మంది పాలస్తీనా పౌరులను ఇజ్రాయేల్ అప్పగించింది. దౌత్యం గురించి తెలిసిన పాలస్తీనా అధికారి మాట్లాడుతూ.. ఇజ్రాయేల్‌తో అంగీకరించిన నాలుగు రోజుల సంధిని హమాస్ కొనసాగిస్తుందని అన్నారు. అక్టోబర్ 7న దక్షిణ ఇజ్రాయేల్‌పై హమాస్ విరుచుకుపడి.. 1,400 మందిని చంపి, 240 మందిని బందీలుగా పట్టుకున్న విషయం తెలిసిందే. దాదాపు 50 రోజుల తర్వాత మొదటిసారి కాల్పులను నిలిపివేశారు. హమాస్ దాడికి ప్రతిస్పందనగా గాజాపై బాంబులు, ఫిరంగుల వర్షంతో ఇజ్రాయేల్ విరుచుకుపడింది. ఇప్పటి వరకు దాదాపు 14,800 మంది చనిపోగా.. వారిలో 40% మంది పిల్లలు మరణించారని పాలస్తీనా ఆరోగ్య అధికారులు శనివారం తెలిపారు.

# ఇజ్రాయెల్ 'ఇన్‌ఫార్మర్ల'ను దారుణంగా చంపి..




ఇజ్రాయెల్ 'ఇన్‌ఫార్మర్ల'ను దారుణంగా చంపి.. మృతదేహాలు వేలాడదీత ఇజ్రాయెల్‌కు 'ఇన్‌ఫార్మర్లు'గా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులను పాలస్తీనాకు చెందిన 'రెసిస్టెన్స్ సెక్యూరిటీ' ఉగ్రవాదులు దారుణంగా చంపారు. వెస్ట్ బ్యాంక్: ఇజ్రాయెల్‌కు 'ఇన్‌ఫార్మర్లు'గా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులను పాలస్తీనాకు చెందిన 'రెసిస్టెన్స్ సెక్యూరిటీ' ఉగ్రవాదులు దారుణంగా చంపారు. వారి మృతదేహాలను ఈడ్చుకెళ్లి స్తంభానికి వేలాడదీశారు. పాలస్తీనాలోని వెస్ట్ బ్యాంక్‌లో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 6న వెస్ట్ బ్యాంక్‌లోని తుల్కరేమ్ శరణార్థి శిబిరానికి చెందిన ఇద్దరు పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ భద్రతా దళాలకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇజ్రాయెల్ ఆర్మీ ఆ శిబిరంపై దాడి చేసింది. పాలస్తీనాకు చెందిన ముగ్గురు కీలక ఉగ్రవాదులను హతమార్చింది. కాగా, ఈ సంఘటన నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున వెస్ట్ బ్యాంక్‌లోని ఆ శరణార్థి శిబిరానికి పాలస్తీనా మిలిటెంట్లు చేరుకున్నారు. ఇజ్రాయెల్‌కు ఇన్‌ఫార్మర్‌గా పని చేసిన ఇద్దరు పాలస్తీనియన్లను చంపారు. వారి మృతదేహాలను వీధుల్లో ఈడ్చుకెళ్లగా అక్కడి జనం కాళ్లతో తన్నారు. అనంతరం ఒక విద్యుత్ స్తంభానికి మృతదేహాలను వేలాడదీశారు. మృతులను 31 ఏళ్ల హంజా ముబారక్, 29 ఏళ్ల ఆజం జుబ్రాగా గుర్తించినట్లు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ పేర్కొంది. మరోవైపు పాలస్తీనాకు చెందిన 'రెసిస్టెన్స్ సెక్యూరిటీ' సంస్థ ఈ సందర్భంగా ఒక హెచ్చరిక జారీ చేసింది. 'ఏ ఇన్‌ఫార్మర్ లేదా ఏ దేశద్రోహిని ఊపేక్షించబోం. మా యోధుల హత్యకు సంబంధించిన కేసులో ప్రమేయం ఉన్నట్లు రుజువైతే మేం దాడి చేస్తాం. వెంబడించి మరీ మరణశిక్ష విధిస్తాం' అని పేర్కొన్నట్లు ఇజ్రాయెల్‌కు చెందిన న్యూస్ ఛానల్ వెల్లడించింది.

# హమాస్ విధ్వంసంతో పోల్చిన రాయబారి



ముంబై దాడులను ఇజ్రాయెల్‌పై హమాస్ విధ్వంసంతో పోల్చిన రాయబారి న్యూఢిల్లీ : 2008లో ముంబైలో జరిగిన ఉగ్ర దాడులను ఇజ్రాయెల్‌పై పాలస్తీనా ఉగ్ర సంస్థ హమాస్ అక్టోబర్ 9న చేపట్టిన దాడులతో దౌత్యవేత్త నోర్ గిలన్ పోల్చారు. రెండు దాడుల్లో జన జీవనాన్ని ధ్వంసం చేసి ప్రజల్లో భయాం దోళనలు రేకెత్తించాలని ఉగ్రవాదులు కోరుకున్నారని భారత్‌లో ఇ్రాయెల్ రాయబారి గిలన్ అన్నారు. ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు భారత్ వెన్నంటి నిలిచిందని చెప్పారు. ఉగ్రమూకలు ముంబైలో ప్రజల ఇండ్లలోకి వచ్చి విధ్వంసం సృష్టించి భయాన్ని రేకెత్తించారు. అదే రీతిలో ఇజ్రాయెల్‌పై హమాస్ వ్యవహరించింది. ఉగ్రవాదులు ప్రజలను చంపడమే కాదు బతికున్నవారిలో భయాన్ని కలిగించాలని వారు కోరుకుంటారని పేర్కొన్నారు. ప్రపంచానికి సవాల్ విసిరిన ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో చేతులు కలపాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ దేశాలు, ప్రజలు సమిష్టిగా ఉగ్రవాదంపై పోరాడాలని అన్నారు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ)ని ఇజ్రాయెల్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన కొద్ది రోజుల తర్వాత రాయబారి ఈ వ్యాఖ్యలు చేశారు. ముంబై దాడులకు లష్కరే తోయిబా తెగబడిన క్రమంలో గిలన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఇజ్రాయెల్ హెచ్చరికల మధ్య 17 మంది బందీలను విడుదల చేసిన హమాస్




ఇజ్రాయెల్, హమాస్ మధ్య విడుత బందీల విడుదలలో రెండో రోజు సందిగ్ధత నెలకొంది. గాజాకు మానవతా సాయం అందించడంలో ఆలస్యంపై అసంతృప్తితో ఉన్న హమాస్ తమ వద్ద ఉన్నవారిని విడిచిపెట్టేందుకు కాస్త సంశయించింది. ఇజ్రాయెల్ హెచ్చరికల మధ్య 17 మంది బందీలను విడుదల చేసిన హమాస్ గాజా: ఇజ్రాయెల్, హమాస్ మధ్య విడుత బందీల విడుదలలో రెండో రోజు సందిగ్ధత నెలకొంది. గాజాకు మానవతా సాయం అందించడంలో ఆలస్యంపై అసంతృప్తితో ఉన్న హమాస్ తమ వద్ద ఉన్నవారిని విడిచిపెట్టేందుకు కాస్త సంశయించింది. అయితే అనుకున్న సమయానికి బందీలను విడుదల చేయకపోవడంతో గాజాపై తమ సైన్యాలు దాడికి దిగడానికి సద్ధమవుతున్నాయని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీచేసింది. దీంతో శనివారం అర్ధరాత్రి తర్వాత 17 మందిని విడుదల చేసింది. ఈజిప్ట్ వైపున్న రఫా సరిహద్దుల్లో వారిని రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారుతాజాగా విడుదల చేసిన వారిలో 13 మంది ఇజ్రాయెల్ పౌరులు ఉండగా, మరో నలుగురు థాయ్ జాతీయులు. అందులో ఆరుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు, టీనేజర్లు ఉన్నారని అధికారులు చెప్పారు. వారిని ఇజ్రాయెల్‌లోని దవాఖానల్లో చేర్చినట్లు వెల్లడించారు. కాగా, ఒప్పందంలో భాగంగా తన వద్ద బందీగా ఉన్న 42 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. తొలివిడుతలో 24 మంది బందీలను హమాస్ వదిలేసిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్-హమాస్ నాలుగు రోజుల కాల్పుల విరమణ ఒప్పందంతో ఇరు పక్షాల మధ్య రెండు నెలలుగా జరుగుతున్న యుద్ధానికి విరామం లభించింది. ఈ సమయంలో బందీలను పరస్పరం మార్చుకోవడంతోపాటు గాజాకు మానవతా సాయం అందించాలని ఓ నిర్ణయానికి వచ్చాయి. ఇందులో భాగంగా హమాస్ 50 మంది బందీలను, ఇజ్రాయెల్ 150 మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టాల్సి ఉంది.

# కాల్పుల విరమణ ఒప్పందాన్ని అతిక్రమించిన ఇజ్రాయెల్..



వెస్ట్‌బ్యాంక్‌లో ఆరుగురిని కాల్చిచంపారన్న హమాస్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ అతిక్రమిం చిందని హమాస్ ఆరోపించింది. వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సైన్యాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీనియన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అతిక్రమించిన ఇజ్రాయెల్.. వెస్ట్‌బ్యాంక్‌లో ఆరుగురిని కాల్చిచంపారన్న హమాస్ గాజా: కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ అతిక్రమించిందని హమాస్ ఆరోపించింది. వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సైన్యాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీనియన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుమారు రెండు నెలలుగా జరుగుతున్న యుద్ధానికి ఈ నెల 24న విరామం లభించింది. ఇరుపక్షాలు నాలుగు రోజులపాటు కాల్పులు జరపొద్దని ఒప్పందం చేసుకున్నాయి. దీతో శుక్రవారం నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అయితే రెండు రోజులు గడవకముందే ఇజ్రాయెల్ ఆ ఒప్పందానికి తూట్లుపొడుస్తూ.. వెస్ట్ బ్యాంక్‌లోని క్వబాటియా, రమాల్లా, జెనిన్ ప్రాంతాల్లో కాల్పులకు పాల్పడిందని ప్రకటించింది. సైనికుల కాల్పుల్లో మరణించిన వారిలో 25 ఏండ్ల డాక్టర్‌తోపాటు మరో ఐదుగురు ఉన్నారు. ఒక్క జెనిన్‌లోనే నలుగురు చనిపోయారని చెప్పింది. కాగా, అక్టోబర్ 7న ప్రారంభమైన ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 15 వేలకుపైగా పాలస్తీనియనల్లు మృతిచెందగా, 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**వరంగల్**




మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియ, ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్ నిర్వహణ నుండి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ వాసుమతి తదితర అధికారులు పాల్గొన్నారు.



# మరింతగా దిగివస్తున్న బంగారం ధరలు

**24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక**

**22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,900**

**రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర**




హైదరాబాద్: బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్టానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,51,680కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,39,050కి చేరుకుంది.మరోవైపు ఇటీవల భారీగా పెరిగిన వెండి కూడా వేగంగా పతనమవుతోంది. ఐదు రోజుల క్రితం రూ.4.25 లక్షలకు చేరిన కిలో వెండి కొద్ది రోజుల్లోనే తిరిగి రూ.3 లక్షలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే కిలోకు రూ.50 వేల మేర తగ్గింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కిలో వెండి ధర రూ.3 లక్షలుగా ఉంది.

# రాహుల్‌ను అడ్డుకోవడం సరికాదు

**చెప్పాల్సిన విషయం చెప్పకుండా పోయింది**

**లోక్‌సభలో ప్రభుత్వ తీరును తప్పపట్టిన శశిథరూర్**

న్యూఢిల్లీ: రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై అధికార పక్షం అతిగా స్పందించిందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యానించారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణెళి రాసిన పుస్తకం లోని విషయాలతో వచ్చిన ఒక ఆర్టికల్‌ను రాహుల్ తన ప్రసంగంలో ప్రస్తావిస్తుండగా అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం తలెత్తి సభ వాయిదా పడింది. అనంతరం మీడియా సమావేశంలో రాహుల్‌కు బాసటగా శశిథరూర్ స్పందించారు. తన ఆందోళనను బయటపెట్టే అవకాశం ఆయనకు ఎప్పుడూ రాలేదు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఆ కథనం బలగాలను కానీ సైనికులను కానీ తప్పుపట్టలేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న, తీసుకోకుండా పోయిన కొన్ని అంశాలను మాత్రమే రాహుల్ గాంధీ ప్రస్తావించాలనుకున్నారని, దానికి ప్రభుత్వం అంత అతిగా స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. రాహుల్ లేవనెత్తాలనుకున్న అంశం గురించి ప్రజలకు తెలిసిందేనని, ఆయన ఓ మ్యాగజైన్‌లో ప్రచురితమైన కథనంగా ఆధారంగానే మాట్లాడారని వివరించారు. ఆ పుస్తకం ప్రచురితం కాలేదని ప్రభుత్వం అభ్యంతరం చెప్పడానికి బదులుగా ఆయనకు మాట్లాడే అవకాశం ఇచ్చి ఉండాల్సి ఉందని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అతిగా స్పందించాల్సిన అవసరం లేదు. అది సభ వాయిదాకు దారితీసింది.

చర్చ కొనసాగించి ఉంటే పార్లమెంటులో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రతిబింబించి ఉండేది. నిజాలు తప్పయితే నిజాలను సవరించాలి. కానీ నిజాలను ప్రసారం కాకుండా అడ్డుకోకూడదు' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. పండిట్ జవహర్‌లా నెహ్రూ హయాంలో పార్లమెంటులో జరిగిన కీలక చర్చను ఈ సందర్భంగా శశిథరూర్ ప్రస్తావించారు. 1962లో చైనా–భారత్ యుద్ధం జరుగుతుండగా పార్లమెంటు సమావేశమైందని, ఒకవైపు యుద్ధం జరుగుతుండగా చర్చలను పొడిగించి మరీ నిర్వహించారని చెప్పారు. 'అప్పుడు ఎలాంటి విప్‌లు లేవు. ప్రభుత్వ ఎంపీలు సైతం ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రి నెహ్రూను సైతం విమర్శించగలిగే వారు' అని తెలిపారు. 1965, 1971 యుద్ధాల సమయంలోనూ పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి ఆ వివరాలను ఎంపీలతో పంచుకోవడం, దేశ ప్రజలను పరిగణనలోకి తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు.

# మసిపూసి మారేడుకాయ !

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యునులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం,÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి

గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు.

కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

# చీరల గురించి కాదు.. బడ్జెట్‌పై చర్చించండి

**సోషల్ మీడియా వార్తలపై నిర్మలమ్మ అసహనం**

న్యూఢిల్లీ: ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే ఆమె చేనేతకు సంబంధించిన ప్రత్యేకించిన చీరలను ధరిస్తారు. అలాగే ఎంతో హుందాగా దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఏటా ఆమె ధరించే చీరలపై చర్చ సాగుతూనే ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్రోజు నేను ఏం ధరించబోతున్నా ననే ప్రశ్నలు నాకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బ్జడెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బ్జడెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు.బడ్జెట్లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు

. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం

# బలూచీ ఆత్మాహుతి దాడిలో 50మది మృతి

**ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు పాల్గొన్నట్లు గుర్తింపు**



ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేథం కొనసాగుతోంది. పాక్ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మహుతి దాడులు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వందల్లో మృతి చెందారు. బలూచిలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ.. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరస్థులు పాల్గొన్నట్లు గుర్తించామన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్ భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయని.. ఇందులోభాగంగా ఇప్పటివరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు. స్థానిక పౌరుల వేషధారణలో ఉన్న బలోచ్ రెబల్స్ పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, ఆసుపత్రులలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడుతున్నారని పాక్ మిలిటరీ తెలిపింది. ఏదైనా నగరం లేదా వ్యూహాత్మక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలోచ్ రెబల్స్ ప్రయత్నాలు చేస్తున్నాయని.. అయితే వాటిని తమ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయని పేర్కొంది.


# మేడారం జాతర విజయవంతం

**ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక మంత్రి సీతక్క వెల్లడి**



ములుగు: మేడారం సమక్క – సారక్క అమ్మవార్ల మహాజాతర విజయవంతం అయిందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క ప్రస్తావించారు. అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారన్గి÷ర్ అయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

# భోజనం తర్వాత ఆసనాలు




ఈ రోజుల్లో జీర్ణ సమస్యల కారణంగా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. భోజనం తర్వాత కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఉద్యోగాల్లో ఒత్తిడి పెరగడం, చెడు ఆహార అలవాట్లు, లైఫ్‌స్టైల్ మార్పులు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది జీర్ణ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. చిన్నవయస్సులో ఉన్నవారు కూడా.. తిన్న ఆహారం సరిగ్గా అరిగించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అజీర్తీ, కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. జీర్ణవ్యవస్థను గాడిలో పెట్టుకోవడానికి, జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి.. కొన్ని యోగాసనాలు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. భోజనం చేసిన తర్వాత.. కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ సక్రమంగా జరగడమేకాదు, బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూసేయండి.

వజ్రాసనం.. తిన్న ఆహారం సరిగా జీర్ణంకాక కడుపుబ్బరం, తేన్పులతో బాధపడుతున్నారా? అయితే వజ్రాసనం వేయటం సాధన చేయండి. ఇది మలద్వారం, జననాంగాలకు మధ్య ఉండే వజ్రనాడిని ప్రభావితం చేస్తుంది. వజ్రాసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను తిన్నగా చాచి కూర్చోవాలి. ఒకదాని తర్వాత మరో కాలును మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి తీసుకురావాలి. పాదాలను పిరుదుల కిందికి తీసుకురావాలి. మడమలు ఎడంగా ఉంచుతూ.. బొటనవేళ్లు తాకేలా చూసుకోవాలి. అరచేతులను మోకాళ్ల మీద ఆనించి ఉంచాలి. శరీర బరువు పిరుదుల మీద సమానంగా పడేలా చూసుకోవాలి.

తల, వెన్నెముక నిటారుగా ఉంచాలి. కళ్లు మూసుకొని నిదానంగా శ్వాసను తీసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉండి తిరిగి మామూలు స్థితికి చేరుకోవాలి. వజ్రాసనం వేసేటప్పుడు ధ్యాసను శ్వాస మీద కేంద్రీకరించాలి.

ఊర్ధ్వ ప్రసారిత పదాసనం.. ఈ రివర్స్ భంగిమ.. మీ జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి అద్భుతమైన మార్గం. రక్త ప్రవాహాన్ని రివర్స్ చేయడం ద్వారా.. మీ పేగుల నుంచి వ్యర్థాలు, వాయువులు తరలించడానికి గురుత్వాకర్షణ సహాయపడుతుంది. ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం వంటి జీర్ణక్రియ సమస్యలు తగ్గుతాయి. ఊర్ధ్వ ప్రసారిత పదాసనం వేయడానికి.. మీరు గోడకు దగ్గరగా నేల మీద వెలకిలా పడుకోండి. ఆ తర్వాత గోడకు కాళ్లను ఆనించి ఉంచండి. మీ చేతులను చాపి విశ్రాంతి తీసుకోండి. సాధారణంగా శ్వాస తీసుకుంటూ.. 5 నుంచి 10 నిమిషాల వరకు ఈ ఆసనంలో ఉండండి.?

సుప్త బద్ధకోణాసనం.. ఈ సున్నితమైన భంగిమ ఉదర అవయవాలను ప్రేరేపిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఇది పొత్తికడుపు, పొత్తికడుపులో ఉద్రిక్తతను కూడా విడుదల చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వెలకిలా పడుకుని.. మీ అరికాళ్లను దగ్గరకు తీసుకురండి.

మీ మోకాళ్లను బయటకు విస్తరించండి. చేతులను పొట్టపై ఉంచి. 5 నుంచి 10 నిమిషాల పాటు ఈ స్థితిలో ఉండిండి.

గోముఖాసనం... ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ ఆసనం.. పొత్తికడుపు కండరాలను విస్తరించి, వాటి పనితీరును మెరుగుపరుస్తుంది, కడుపులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ఈ ఆసనం వేయడానికి.. ముందుగా కాళ్లను నేలకి సమాంతరంగా చాచి కూర్చోవాలి. తర్వాత కుడి మడమను ఎడమ కాలి తుంటిభాగం తగిలేలా, ఎడమ మడమను కుడికాలి తుంటిభాగానికి దగ్గరగా తీసుకురావాలి.

రెండు మోకాళ్లు ఒకదానిపై ఒకటి వచ్చేలా చూసుకోవాలి. ఒత్తిడి లేకుండా కాళ్లను సర్దుబాటు చేసుకుంటూ వెన్నెముక నిటారుగా ఉంచాలి. శ్వాస మామూలుగా తీసుకుంటూ.. రెండు చేతులను వీపు వెనక్కి పెట్టి రెండు చేతుల వేళ్లనూ లాక్ చేయాలి.

తల, వెన్నెముక నిదానంగా ఉండేటట్లు సరిచేసుకోవాలి. ఈ ఆసనంలో నిమిషం పాటు ఉండాలి.

# బాదం ఎక్కువగా తింటున్నారా..?




డ్రైఫ్రూట్స్‌లో బాదం గురించి స్పెషల్‌గా చెప్పనవసరం లేదు. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, ఒమేగా-3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

బాదంలోని విటమిన్ ఇ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. చర్మంలోని కొల్లాజెన్‌ను రక్షించి చర్మం ఎక్కువ కాలంపాటు యవ్వనంగా ఉండేలా చేస్తుంది. వీటిని రోజూ తింటే.. క్యాన్సర్, అల్జీమర్స్ లాంటి భయానక వ్యాధులనూ నిరోధిస్తుంది. బ్లడ్ షుగర్ స్థాయిని నియంత్రిస్తుంది. అయితే, చాలామంది బాదం ఆరోగ్యానికి మంచిదనే ఉద్దేశంతో అతిగా తింటుంటారు. బాదం లిమిట్‌కు మించి తింటే.. అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జీర్ణ సమస్యలు ఎదురవుతాయ్.. బాదం పప్పులు అతిగా తింటే.. కడుబు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయి. బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. శరీరం ఫైబర్ ఎక్కువగా తీసుకోలేదు. మీ ఫైబర్ ఎక్కువగా తీసుకుంటుంటే.. నీళ్లు ఎక్కువగా తాగేలా చూసుకోండి. అయితే, బాదం అతిగా తినడం కూడా నివారించండి.

విటమిన్ ఇ మితిమీరిపోతుంది..

100 గ్రాముల బాదంపప్పులో మీరు బాదం అతిగా తీసుకుంటుంటే.. మీ శరీరానికి ఎంత విటమిన్ ఇ అందుతుందో అర్థం చేసుకోండి. శరీరంలో విటమిన్ ఇ స్థాయిలు ఎక్కువైతే.. అతిసారం, బలహీనత, అస్పష్టమైన దృష్టి వంటి సమస్యలు ఎదురవుతాయి.

బరువు పెరుగుతారు.. బాదంపప్పులో ఫ్యాట్ కంటెంట్, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. సుమారు 100 గ్రాముల బాదంపప్పు మీకు 50 గ్రాముల కొవ్వును అందిస్తుంది, అయితే ఇందులో ఎక్కువ భాగం మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి గుండెకు ఆరోగ్యకరం. కానీ మీకు శారీరక శ్రమ తక్కువగా ఉంటే.. శరీర కొవ్వు పేరుకుపోతుంది.

కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది.. బాదం అతిగా తీసుకుంటే.. కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది. శరీరంలో కాల్షియం ఆక్సలేట్‌లు ఎక్కువగా ఉండి, ప్రవించనప్పుడు కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. బాదంపప్పులో ఆక్సలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు, మీ కుటుంబ సభ్యుల్లో కిడ్నీ స్టోన్స్ సమస్య ఉంటే.. బాదం మితంగా తీసుకుంటేనే మంచిది.

అలెర్జీలు ఇబ్బంది పెడతాయ్.. బాదం గింజలను మితంగా తినడం వల్ల మీకు ఎలాంటి హాని ఉండదు. కానీ వీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఎలర్జీ కారణంగా దద్దుర్లు, చర్మ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి, మీరు బాదం గింజలను తీసుకున్న తర్వాత అలెర్జీలను గుర్తిస్తే డాక్టర్‌ను కలవడం మేలు.

వ్యర్థాలు పేరుకుంటాయి.. బాదం పప్పులు అతిగా తింటే.. మీ శరీరంలో విష పదార్థాలు పేరుకునే ప్రమాదం ఉంది. ఈ నట్స్‌లో హైడ్రోసియానిక్ యాసిడ్ ఉంటుంది. ఇది అతిగా తీసుకుంటే.. శ్వాస సమస్య, నరాల విచ్ఛిన్నం, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయి. గర్భిణులకు మరింత హానిచేస్తుంది.

# ఈ సమస్యలు ఉన్న వ్యక్తులు.. కాఫీ తాగొద్దు..!

కప్పు కాఫీ తాగనిదే చాలామందికి రోజు స్టార్ట్ కాదు. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి..బద్ధకాన్ని వదిలించుకోవడానికి..తలనొప్పి నుంచి ఉపశమనం పొందడానికి.. రియాక్టివేట్ అవ్వడానికి కాఫీ తాగుతుంటారు. కాఫీ మితంగా తీసుకుంటే.. టైప్ 2 డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని, డిప్రెషన్, ఒత్తిడి కంట్రోల్ చేయడానికి సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాదు బరువు తగ్గడానికి తోడ్పడుతుందని అంటున్నారు.



అయితే, కాఫీ ప్రతి ఒక్కరూ తాగకూడదని నిపుణులు అంటున్నారు.

నిద్రలేమితో బాధపడే వ్యక్తులు.. నిద్రలేమి సమస్యతో బాధపడే వ్యక్తులు.. కాఫీని పూర్తిగా దూరం పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. కాఫీలో అధికంగా ఉండే కెఫిన్ మీ నిద్ర చక్రానికి భంగం కలిగిస్తుంది. కెఫిన్ మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతుంది, తక్కువ నిద్రపోయినా మీరు సంతృప్తిగా ఫీల్ అవుతుంటారు. ఇది మీరు పొందే లోతైన, స్లో-వేవ్ స్లీప్ మొత్తాన్ని కూడా తగ్గిస్తుంది, ఇది మరుసటి రోజు రిఫ్రెష్‌గా ఉండటానికి కీలకమైన దశ. మన మేల్కొనే సమయంలో మెదడులో ఉత్పత్తి అయ్యే నిద్రను ప్రోత్సహించే రసాయనమైన అడెనోసిన్ గ్రాహకాలను నిరోధించి.. కెఫిన్ మెదడును ప్రభావితం చేస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు.. కాఫీ తాగితే, వారి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

జీవక్రియ తక్కువగా ఉన్నవారు.. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కాఫీకి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతగా మానలేకపోతే.. ఉదయం పూట ఒక కప్పు మాత్రమే తాగాలని సూచిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ డ్రింక్స కొన్ని విటమిన్లు, ఖనిజాల శోషణను నిరోధిస్తాయి, ఇది దీర్ఘకాలంలో ఉబ్బరం, వాపుకు దారితీస్తుంది. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కెఫిన్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేరని నిపుణులు అంటున్నారు. దీంతో ఆందోళన, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు.



ఆందోళనతో బాధపడే వ్యక్తులు.. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ కొన్నిసార్లు భయాందోళన, వేగవంతమైన హృదయ స్పందన వంటి ఆందోళన లక్షణాలను ప్రభావితం చేస్తుంది. మీరు ఆందోళనతో బాధపడుతుంటే.. కాఫీకి దూరంగా ఉండండి. కెఫిన్ తలనొప్పి, అలసట, చికాకు, నిరాశకు కారణమవుతుంది. జీర్ణక్రియ సమస్యలున్న వారు కాఫీకి దూరంగా ఉంటే మంచిది. మరీ తప్పదనుకుంటే రోజుకు ఒక కప్పు మాత్రమే తీసుకోవాలి.

గర్భం ధరించిన మహిళలు... పాలిచ్చే తల్లులు కాఫీ తాగకపోవడమే మేలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ తాగాలనుకుంటే మాత్రం డాక్టర్ సలహాలు తీసుకోవాలంటున్నారు.

ఎసిడిటీ సమస్యలు ఉన్నవారు కూడా కాఫీని దూరం పెట్టడం మేలు. ఒకవేళ కాఫీని కచ్చితంగా రుచి చూడాలనుకుంటే మాత్రం భోజనం చేసిన తర్వాత తాగడం మంచిది.

# పడుకున్న వెంటనే నిద్రపట్టాలంటే

కొందరికి పడుకోగానే నిద్రపడుతుంది. మరికొంతమందికి ఏం చేసినా నిద్రపట్టదు. దీనికి చాలా కారణాలే ఉన్నాయి. టెన్షన్స్, ఒత్తిడి, ఆలోచనలు, హెల్త్ ప్రాబ్లమ్స్ ఇలాంటి చాలా కారణాలే ఉన్నాయి. వీటన్నింటి దూరం చేసి హ్యాపీగా నిద్రపోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి కారణంగా చక్కగా నిద్రపోతారు. అవేంటో తెలుసుకోండి. యోగా చేయడం వల్ల కూడా శరీరం, మనస్సు రెండూ హెల్దీగా మారతాయి. యోగాసనాలు చేస్తే ఒత్తిడి దూరమై చక్కగా నిద్రపడుతుంది. ఈ ఆసనాలు వేస్తే మానసిక ప్రశాంతత పెరిగి నిద్ర బాగా పడుతుంది. ఇందులో ఎక్కువగా శవాసన, సేతు బంధాసనాలు ఉన్నాయి. మనం పడుకునే గది కూడా ప్రశాంతంగా ఉండేలా చూసుకోండి. పడుకునే రూమ్ వెలుతురు తక్కువగా ఉండాలి. దిండ్లు, బెడ్‌షీట్స్ క్లీన్ అండ్ నీట్‌గా ఉంటే హ్యాపీగా నిద్రపోతారు.

చమోమిలే టీ.. రాత్రి పడుకునే ముందు ఓ హెర్బల్ టీ తాగితే చక్కగా నిద్రపడుతుంది. కానీ, కొన్ని హెర్బల్ టీలు తీసుకుంటే చక్కగా నిద్ర వస్తుంది. అందులో భాగంగా చమోమిలే టీ తాగితే నిద్ర సామర్థ్యం మెరుగుపడుతుంది. ఇది నిద్రలేమికి చెక్ పెడుతుంది. మంచి సంగీతతం కూడా నిద్రని మెరుగ్గా మారుస్తుందని మీకు తెలుసా.. మంచి మైల్డ్ మ్యూజిక్ వింటుంటే హ్యాపీగా నిద్రపోతారు. అయితే పడుకోవడానికి రెండు గంటల ముందు వింటే మనసు ప్రశాంతంగా మారుతుంది. స్లీప్ మాస్క్ కారణంగా కూడా చక్కగా నిద్రపోతారు. పడుకోవడానికి గంట ముందుగానే టీవీలు, ఫోన్స్ దూరం పెట్టి స్లీప్ మాస్క్ వేసుకోండి. దీని వల్ల మీ కళ్ళు ఆటోమేటిగ్గా నిద్రకి రెడీ అయిపోయినట్లుగా ఉంటాయి. కాబట్టి, హ్యాపీగా నిద్రపోతారు. ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అయిపోతే త్వరగా పడుకుంటారని మర్చిపోవద్దు.







# ఈ ఆయిల్ రాస్తే 40లోనూ అందంగా..








స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఏ వయసులో అయినా అందంగా కనిపించాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో 40 ఏళ్ళొచ్చాక స్కిన్ మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

కొన్ని నేచురల్ ప్రోడక్ట్స్ మిమ్మల్ని యవ్వనంగా, కాంతివంతంగా చేస్తుంది. అలాంటి కొన్ని ప్రోడక్ట్స్ గురించి తెలుసుకుని వాటిని ఫాలో అయితే చర్మాన్ని మెరిపించుకోవచ్చు. అలాంటి కొన్నింటి గురించి తెలుసుకుందాం.

ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??

ఐక్రీమ్.. ఐ క్రీమ్ అప్లై చేయడం వల్ల మీ ముఖంలో అత్యంత సున్నితమైన చర్మం. కాబట్టి, వాటిని కూడా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దానికోసం ఐక్రీమ్ వాడడం చాలా మంచిది. దీని వల్ల కంటి చుట్టూ ఉన్న చర్మం ఈవెన్‌గా కనిపిస్తుంది.

నైట్ క్రీమ్.. ఇక నైట్ టైమ్ గ్రేప్ సీడ్ ఆయిల్ ఉన్న క్రీమ్స్, మాయిశ్చరైజర్స్ వాడడం మంచిది. దీని వల్ల స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అందంగా కనిపిస్తుంది. కాబట్టి కచ్చితంగా క్రీమ్ వాడేలా చూసుకోండి.

ఎక్స్‌ఫోలియేషన్.. గ్లైకోలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ సరిగ్గా పనిచేస్తుంది. ముడతలని తగ్గించి స్కిన్ మెరిసేలా చేస్తుంది. వారానికి 2 సార్ల కంటే ఎక్కువగా వాడొద్దు.


టోనింగ్.. సహజమైన రెటినోల్ ఉన్న టోనర్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, బిగుతుగా మారుతుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. ఇందులో నేచురల్‌గా ఉన్నవాటిని ఎంచుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయని గుర్తుపెట్టుకోండి.

మాయిశ్చరైజర్.. పగటిపూట ఎస్పీఎఫ్ ఉన్న మాయిశ్చరైజర్ రాయండి. యూవీఏ, యూవీబి ఉన్న మాయిశ్చరైజర్ చర్మాన్ని ఎండ నుంచి వచ్చే హానికరమైన ప్రభావాల నుండి కాపాడుతుంది.

క్లెన్సర్.. క్లెన్సర్‌లలో హైలురోనిక్ యాసిడ్ ఉన్న ప్రోడక్ట్ వాడొచ్చు. దీని వల్ల చర్మం హైడ్రేట్ అవుతుంది. దీని వల్ల చర్మంపై గీతలు, ముడతలు తగ్గుతాయి. చర్మాన్ని మెరుగ్గా చేస్తుంది.

విటమిన్ ఈ ఆయిల్.. విటమిన్ ఈ ఆయిల్ కూడా స్కిన్ టోన్‌కి మేలు చేస్తుంది. దీని వల్ల చర్మ క్యాన్సర్‌కి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కాబట్టి, దీనిని కూడా రెగ్యులర్‌గా అప్లై చేయాలి.

# పెళ్ళి చేసుకోకపోవడమే మంచిది..





ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ, రిలేషన్ షిప్ అనే ఫీలింగ్స్‌ని ఎంజాయ్ చేయాలనుకుంటారు. అయితే, కొంతమంది వీటిలోకి అడుగుపెట్టాలంటే భయపడుతుంటారు. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి. వాటి నుంచి ఎలా బయటపడాలో తెలుసుకోండి.

ఎవరు ఎవరితోనైనా ప్రేమలో పడొచ్చు. వారితో లైఫ్ స్టార్ట్ చేయొచ్చు. అయితే, రిలేషన్‌షిప్ స్టార్ట్ చేసే ముందు మీరు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలి. అప్పుడే అది హ్యాపీగా ఉంటుంది. కానీ, కొంతమందికి కొన్ని భయాలుంటాయి. దీనికి చాలానే కారణాలు ఉంటాయి. అలాంటి సమస్యలు ఏంటి. వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోండి.

ప్రశాంతంగా లేనప్పుడు.. ఏ పని చేసేప్పుడైనా మనం, మన మనస్సు ప్రశాంతంగా ఉండాలి. అప్పుడే ఆ రిలేషన్ బావుంటుంది. ఎంజాయ్ చేస్తారు. అలా లేనప్పుడు ఆ రిలేషన్ స్టార్ట్ చేసినా ఎంజాయ్ చేయలేరు. కాబట్టి, ఏ ఆలోచనలతోనో మీరు రిలేషన్‌షిప్ మొదలుపెట్టడానికి భయపడతారు. కాబట్టి, మీరు ఎప్పుడైతే మానసికంగా, శారీరకంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే రిలేషన్‌ని మొదలు పెట్టడం మంచిది.

కనెక్ట్.. ప్రేమైనా, పెళ్ళైనా సరే కాబోయే పార్టనర్‌తో కనెక్ట్ అయినప్పుడే సక్సెస్ అవుతుంది. కాబట్టి, మీకు ఇష్టం లేకపోయినా ఆ రిలేషన్‌లోకి వెళ్ళే బదులు సోలోగా ఉండడమే సో బెటర్ అనుకుంటారు. అలాంటప్పుడు, ముందుగా మాట్లాడండి. ఒకరికొకరు అర్థం చేసుకునే ప్రయత్నం చేసి తర్వాత రిలేషన్‌షిప్ మొదలుపెట్టండి.

అందరినీ చూసి..మన చుట్టూ ఉన్నవారు పెళ్ళి, ప్రేమలతో బిజీగా ఉన్నారు. మనం కూడా మనం కూడా మొదలెట్టాల్సిందేనని రిలేషన్ షిప్ స్టార్ట్ చేయొద్దు. ఇలాంటి కారణాలతో రిలేషన్ షిప్ స్టార్ట్ చేస్తే మీరు, మీతో పాటు మీ పార్టనర్ కూడా హ్యాపీగా ఉండలేరు. త్వరగానే బోర్‌గా ఫీల్ అయితే.. కొందరికీ ఏ పనులపైనా అయినా కూడా త్వరగా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. దీని వల్ల మీకు మీ రిలేషన్‌షిప్ కూడా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, అలా చేయకుండా కమిట్‌మెంట్‌గా ఉంటేనే ముందుకెళ్ళడం మంచిది.

స్వేచ్ఛగా ఉండాలనుకుంటే.. కొంతమందికి కమిటెడ్‌గా ఉండడం అస్సలు నచ్చదు. తమని వేరేవారు క్వశ్చన్ వేయకూడదు ఎలాంటి రిస్ట్రిక్షన్స్ ఉంచొద్దు. ఇలాంటప్పుడు మీరు అలాంటి రిలేషన్‌షిప్‌లోకి వెళ్ళకుండా ఉండడమే మంచిది. ఎందుకంటే సమస్యలు ఉంటాయి. కొన్ని బాధ్యతలు ఉంటాయి. వీటన్నింటిని మీరు హ్యాండిల్ చేయడం ఇబ్బందిగా ఫీల్ అవుతారు. కొంత మందికి ఎక్స్ తాలుకూ జ్ఞాపకాలు, ఆ ఆలోచ నలు ఉంటే అప్పుడే కొత్త బంధంలోకి వెళ్ళకపోవడం మంచిది. దీంతో మీరు మానసికంగా కనెక్ట్ కాలేకపోవచ్చు. కాబట్టి, వీటికి దూరంగా ఉండడం మంచిది.




# శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

## తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా

టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్ట్స్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంట్టంల్గ÷న్మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు.



# చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు



తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమీందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మరోమారు జంటగా శివాజీ, లయ




నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీక్రి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్

# పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా

భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్ 'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.



# నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా

జన నాయగన్ విడుదలపై నటుడు విజయ్‌విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి



నటి శృతిహాసన్ భావోద్వేగం కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.